



# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 1. జూన్ 2024 | 16 పేజీలు




## నకిలీ విత్తనాలపై నజర్

- బ్లాక్ మార్కెట్ తరలిస్తే పీడీ యాక్ట్
- అందుబాటులో సరిపడా విత్తనాలు
- టాస్క్ ఫోర్స్ బృందాల ఏర్పాటు
- కొనసాగుతున్న తనిఖీలు
- కృత్రిమ కొరత సృష్టించే వారిపై ఉక్కుపాదం

**ప్రభాతవార్త, సూర్యాపేట:** వానాకాలం సీజన్ ప్రారంభమవుతుంది. రైతులు విత్తనాల వేటలో ఉన్నారు. మేలురకం విత్తనాలను సాగు చేస్తేనే ఆశించిన పటం దిగుబడి వచ్చి పెట్టిన పెట్టుబడి వస్తుంది. లేనిపక్షంలో అప్పులపాలై రైతులు నష్టపోయే ప్రమాదముంది. ప్రతి సంవత్సరం నకిలీ విత్తనాల చెడద రైతులను వెంటాడుతుంది. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఎక్కడో ఒకచోట రైతులు పప్పులో కాలు వేయాల్సిన పరిస్థితి నెలకొంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు విత్తనాల ఎంపికపై అవగాహన లేకపోవడంతో వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు రైతులకు నకిలీ విత్తనాలను అంట గడుతున్నారు. చుట్టుపక్కల జిల్లాల నుంచి కొందరు నకిలీ విత్తనాలను తీసుకొచ్చి రైతులకు అంటగడుతున్నట్లు సమాచారము ఉండడంతో ప్రభుత్వము, అధికారులు అందుకు బాధ్యులైన వారిపై ఉక్కు పాదం మోపేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నకిలీ విత్తనాలపై అధికారులు నజర్ పెంచారు. ఎక్కడ నకిలీ విత్తనాలు అమ్మకాలు జరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలను చేపట్టారు. మార్కెట్లోకి అనుమతిలేని విత్తనాలను రానివ్వకుండా, రైతులకు అంటగట్టకుండా ఉండేందుకు అన్ని రకాల చరనయలను తీసుకుంటున్నారు. ఒకవైపు వరి, మరోవైపు పత్తి విత్తనాలపై అదికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

2వ పేజీలో...



## రోహిణిలో విజృంభిస్తున్న భానుడి ప్రతాపం

- వడగాల్పులు ఉక్కపోతతో తల్లడిల్లుతున్న ప్రజలు
- 43 నుండి 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు
- వీధులు, దుకాణ సముదాయాలు నిర్మానుష్యం

16లో...

**నేరేడుచర్ల మే 31 ప్రభాతవార్త :** ప్రస్తుత రోహిణి కార్తెలో భానుడి ప్రతాపం విజృంభిస్తుండటంతో ప్రజలు తల్లడిల్లుతునా న్నరు. గత వారం అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలతో కొంత మేరకు వాతావరణం చల్లబడటంతో ఊపిరి పీల్చుకున్న ప్రజలకు తిరిగి రోహిణి కార్తె ప్రారంభం నుండి ఒకేసారి ఉష్ణోగ్రతలు పెరగడంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరికి గురవుతున్నారు. గతంలో కన్నా ఉష్ణోగ్రతలు పెరిగి తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు ఉష్ణోగ్రత తగ్గక ఉక్కపోత వాతావరణం నెలకొనడంతో ప్రజలు సతమతమవుతున్నారు.

## శంకుస్థాపనకే పరిమితమైన ప్రాజెక్టు పనులు

### నెరవేరని అన్నదాతల చిరకాల వాంఛ

- గుడ్లప్పగించి చూస్తున్న అధికార యంత్రాంగం
- ముచ్చటగా 18 యేండ్లు పూర్తి
- సాగునీరు అందడానికి ఇంకెన్నాళ్ళు
- అసంపూర్తిగా ఆగిపోయిన బునాదిగాని కాలువ పనులు
- నేతలు మారుతున్నా మారని రైతుల తలరాతలు

**భువనగిరి, ప్రభాతవార్త :** నేతలు ఇలా వస్తున్నారు ... అలా పోతున్నారే తప్ప ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగానికి సాగునీటి కన్నీళ్ళు మాత్రం తీరడం లేదు. యేండ్లు గడిచిపోతున్నా బునాదిగాని కాలువ అసంపూర్తిగానే ఆగిపోవడంతో పాలకులు నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోలేకపోతున్నారు. శంకుస్థాపనలు చేసి 18 యేండ్లు గడిచిపోతున్నా బునాదిగాని కాలువ 50 శాతం పనులు పూర్తి చేసుకోలేకపోవడంతో తీసిన కాలువలే బొందలుగా మారి పిచ్చిచెట్లతో నిండిపోయిన సంఘటనలు ఉన్నాయి. వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని వ్యవసాయ రైతాంగానికి సాగునీటి వనరుల కల్పనకు ఏకైక పరిష్కార మార్గమైన బునాదిగాని కాలువ పూర్తి చేయడానికి పాలకులు పూర్తి స్థాయిలో దృష్టి సారించకపోతుండడంతో కాలువ నిర్మాణ పనులు మూడు అడుగులు ముందుకు, ఆరు అడుగులు వెనకకు అన్న చందంగా పనులు సాగుతున్నాయి. ఇదిలా ఉండగా యాదాద్రి జిల్లా బీబీ నగర్ మండలం మట్టా అనంతారం నుంచి వలిగొండ మండలం పహిల్వాన్ గ్రామం మీదుగా వయా ఆత్మకూరు(ఎం), మోత్కూరు మండలాల నుంచి అడ్డగూడూరు మండలంలోని ధర్మారం చెరువులోకి సాగునీరు అందాల్సి ఉంది.

2 లో..







## నేడు జూనియర్ కళాశాలలు పునఃప్రారంభం

- కొనసాగుతున్న ప్రవేశాలు
- పూర్తి అయిన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు
- ప్రచారానికి సిద్ధమైన లెక్చరర్‌లు
- కళాశాలల బలోపేతానికి చర్యలు
- పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందజేత

**నడిగూడెం,మే31,ప్రభాతవార్త :** వేసవి సెలవుల అనంతరం రాష్ట్రంలో జూనియర్ కళాశాలలు నేడు పునః ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 01వ తేదీ నుంచి కళాశాలలకు వేసవి సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. నేడు కళాశాలలు పునఃప్రారంభించేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. పలు సమస్యల నడుమ నేడు కళాశాలలు ప్రారంభం కానున్నాయి. పలు చోట్ల సౌకర్యాలు లేక తరగతి గదుల కొరత రెగ్యులర్ లెక్చరర్‌లు లేకపోవడం తదితర సమస్యలు విద్యార్థులను వేధిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. పలు జూనియర్ కళాశాలలకు రెగ్యులర్ ప్రిన్సిపల్స్ లేక ఇంచార్జులతో నడిస్తున్నారు. ఇంతకు ముందు రాష్ట్రంలో 402 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ప్రస్తుతం 422కు జూనియర్ కళాశాలల సంఖ్య పెరిగింది.


16వ పేజీలో...

# నకిలీ విత్తనాలపై నజర్

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు తనిఖీలను ముమ్మరం చేశారు. విత్తనాలను బ్లాక్ మార్కెట్‌కు తరలించి కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై పిడి చట్టం కింద కేసులు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఎప్పటికప్పుడు విత్తన దుకాణాలను తనిఖీ చేయాలని సూచించారు. ఈ వానా కాలానికి గత సంవత్సరానికంటే అధికంగా వివిధ రకాల పంట విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచినట్లు సరిపడా విత్తనాలు ఉన్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి రైతులు వచ్చి విత్తనాలను కొనుగోలు చేయకుండా చర్యలు తీసుకోవాలని శాంతకుమారి కలెక్టర్లను ఆదేశించడంతో తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించి కొనుగోలు చేసుకోకపోతే నష్టపోతారు. ఈ క్రమంలో రైతులను చైతన్యపరిచి నకిలీ విత్తనాల బారిన పడకుండా చూడాలని అధికారులు చర్యలు చేపట్టారు. ఈ వానాకాలానికి ప్రభుత్వం కూడా అన్ని రకాల పంటల విత్తనాలను సరిపడా అందుబాటులో ఉంచారు. పత్తి విత్తనాలను కొనుగోలు చేసుకునేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో నకిలీ విత్తనాలు వారిని వెంటాడకుండా జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేశారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు ఈ కమిటీల్లో సభ్యులుగా ఉన్నారు. నిరంతరము విత్తనాల దుకాణాలను తనిఖీ చేయడంతో పాటు, నకిలీ విత్తనాల అమ్మకాలు జరిగిన సమాచారము తెలియగానే అరికట్టే చర్యలు చేపట్టనున్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు గురువారం పట్టణంలోని పలు విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. విత్తనాల నిల్వలను పరిశీలించి పలు సూచనలు చేశారు. విత్తనాల అమ్మకాలకు సంబంధించి రికార్డులను తప్పనిసరిగా నిర్వహించాలని కోరారు. చేసిన అమ్మకాలను రికార్డులలో నమోదు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 23 క్రమశిక్షణ బృందాలను, మూడు టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ బృందాలలో ఆర్డీవో, డి.ఎస్.పి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఉంటారు. టాస్క్ ఫోర్స్ బృందాలు మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో పనిచేస్తారు. క్రమశిక్షణ బృందంలో మండల వ్యవసాయ శాఖ అధికారి, ఎస్సై, తహశీల్దార్ సభ్యులగా ఉంటారు. గ్రామాల్లో రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసేలా అవగాహన కల్పిస్తారు. విత్తనాలు సరఫరా చేసే మార్గాలపై ప్రత్యేక నిఘా ఉంచుతారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బృందాలు నిరంతరము విత్తనాల దుకాణాలను తనిఖీలు చేస్తున్నారు. నిబంధనలను అతిక్రమిస్తే కేసులను పెట్టేందుకు కూడా వెనకాడటం లేదు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఈ వానాకాలం సీజన్లో పంటల సాగు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. అందుకు అనుగుణంగా విత్తనాలను అందుబాటులో ఉంచారు. సూర్యాపేట జిల్లాలో 4,66,300 ఎకరాల్లో వానాకాలం సీజన్లో వరి సాగు లక్ష్యంగా నిర్ణయించారు. ఇందుకుగాను 54,630 క్వింటాళ్ల విత్తనాలు అవసరమవుతున్నాయి. నల్లగొండ జిల్లాలో 5,10,200 ఎకరాల్లో పంటల సాగు లక్ష్యంగా నిర్ణయించారు. ఇందుకు గాను 71,020 క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,91,776 ఎకరాలలో పంటల సాగు లక్ష్యంగా నిర్ణయించారు. ఇందుకు 41,013 క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉన్నాయి. ముందుగానే ఖరీఫ్ కార్యాచరణను వనయవసాయ శాఖ అధికారులు రూపొందించిన నేపద్యంలో సరిపడా విత్తనాలను అందుబాటులో ఉంచి రైతులు ఇబ్బందులు పడకుండా నాణ్యమైన విత్తనాలను అందించేలా చర్యలు తీసుకున్నారు. రైతులు విత్తనాలను కొనుగోలు చేసుకునేటప్పుడు జాగ్రత్తగా పరిశీలించారు. రసీదును తప్పనిసరిగా తీసుకోవాలి. నమ్మకమైన డీలర్ల వద్ద విత్తనాలను కొనుగోలు చేసుకోవాలి. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్త పడాలి. ప్రైవేటు వ్యక్తులు అమ్మే విత్తనాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. వ్యవసాయ శాఖ అధికారుల నుండి సూచనలు తీసుకొని అందుకు అనుగుణంగా విత్తనాలను కొనుగోలు చేసుకుంటే రైతులకు ఇబ్బందులు ఉండవు, నకిలీ విత్తనాల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చు. జూన్ మొదటి వారంలో రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు విస్తరించే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. జూన్ 5 నుంచి 11 తారీఖు మధ్యలో రాష్ట్రమంతా నైరుతి రుతుపవనాలు విస్తరించనున్నాయి. ఈ ఏడాది వర్షాలు కూడా ఆశించిన స్థాయిలో కురుస్తాయని భావిస్తున్నారు. నైరుతి రుతుపవనాలు కూడా సకాలంలో విస్తరిస్తుండటంతో అదునులో వానాకాలం వరితో పాటు ఇతర పంటలను కూడా అదునులో సాగు చేసుకోవచ్చు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వము, అధికారులు నకిలీ విత్తనాల సరఫరా, అమ్మకాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టి అరికట్టేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు రైతులు నష్టపోకుండా చూస్తున్నారు. ఎక్కడ కూడా విత్తనాల కొరత లేకుండా అందజేశామని గొప్పగా చెప్పుకునేందుకు ప్రభుత్వము ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలోనే రైతుల అవసరానికి మించి విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నారు.

# శంకుస్థాపనకే పరిమితమైన ప్రాజెక్టు పనులు






మొదటి పేజీ తరువాయి

కొండంత ఆశయంతో కోట్లాది రూపాయలు ఈ కాలువ నిర్మాణానికి పాలకులు మంజూరు చేస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం దశాబ్ధాలు గడిచిపోతున్నా పనుల నిర్మాణాలు ముందుకు సాగడం లేదు. వాస్తవంగా ఏప్రిల్ 24, 2006న అప్పటి చిన్ననీటి పారుదల శాఖ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు అడ్డగూడూరు మండలం ధర్మారం చెరువు వద్ద ఈ బునాదిగాని కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వాస్తవంగా మత్తా అనంతారం నుంచి సుమారుగా 98.64 కిలోమీటర్ల పొడువునా ఈ బునాదిగాని కాలువ తవ్వాల్సి ఉంది. ఇందుకు గాను అప్పటి ప్రభుత్వం జీవోఆర్‌టీ నెం.392,658 ఉత్తర్వుల మేరకు 6వేల 60 ఎకరాల్లో ఆయకట్టును సాగులోకి తేవాలనే లక్ష్యంతో రూ.14.53 కోట్ల నిధులను మార్చి 24, 2005న మంజూరు చేసింది. వాస్తవంగా ఈ కాలువ నిర్మాణం పూర్తి అయితే భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాల పరిధిలో గల 48 గ్రామాల్లోని చెరువులు, నీటి కుంటలు సాగు నీటితో నిండాల్సి ఉంది. దశాబ్ధాలు గడుస్తున్నా ఆశించిన స్థాయిలో నిధుల మంజూరుకు పాలకులు చొరవ చూపకపోతుండడంతో గుత్తేదారులు సైతం సకాలంలో పనులు చేయకుండానే చేతెలేత్తేశారు. దీంతో ఏ కాలువలను చూసినా అసంపూర్తిగా ఆగిపోవడమే కాకుండా కల్వర్టుల నిర్మాణాలు సైతం అర్ధాంతరంగానే ఆగిపోయాయి. ఇదిలా ఉండగా ఏ ఎన్నికలు వచ్చినా పోటీ చేసే ఈ నాయకులు అయిన బునాదిగాని కాలువను అనధికాలంలో పూర్తి చేయిస్తామని హామీల వర్షాలు కురిపిస్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం కార్యారూపం దాల్చడం లేదని ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగం దుమ్మెత్తి పోస్తున్నారు. కాగా ... జూలై 08,2016న హరితహారం రెండవ దశ ప్రారంభోత్సవంలో భాగంగా వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగానికి త్రాగునీటి వనరులు అందించే బునాదిగాని, ధర్మారెడ్డి కాలువ, పిల్లాయిపల్లి కాలువ నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటన చేయడంతో పాటు అందుకు అవసరం అయిన జీవోఆర్‌టీ 934 ద్వారా రూ.284.85 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ఉత్వర్వులు జారీ చేశారు. నిధులు మంజూరు అయిన 8 యేండ్లు గడిచిపోతున్నా నేటికి ఐదు స్ట్రక్చర్‌లను పూర్తి చేయడంతో పాటు మరో 14 పనులు ప్రొగ్రెస్‌లో ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటి వరకు కేవలం 54.60 కిలోమీటర్ల పొడవు మాత్రమే కాలువ నిర్మాణాలు పూర్తి చేసినట్లు ఇరిగేషన్ శాఖ అధికారుల నివేదికలు వెల్లడిస్తున్నాయి. వాస్తవంగా 98.64 కిలోమీటర్ల పొడవు కాలువను తవ్వాల్సినప్పటికి 18 యేండ్లు గడుస్తున్నా కాలువల నిర్మాణం పూర్తి చేయడానికి అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో దృష్టి సారించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా ... ఇదే విషయంపై ఇరిగేషన్ శాఖ అధికారులను ప్రశ్నిస్తే నిధుల లేమితో గుత్తేదారులు చేసిన పనులకు బిల్లులు రావడం లేదని పనులు నిలిపివేశారని పేర్కొంటుండడం గమనార్హం. ఈ కాలువ నిర్మాణానికి మరో రూ.200ల కోట్లను పూర్తి చేస్తేనే కాలువల నిర్మాణాలను పూర్తి చేయగలుగుతామని సంబంధిత అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. మంత్రులు, ముఖ్యమంత్రులు శంకుస్థాపనలు చేస్తున్నా పనులు మాత్రం అసంపూర్తిగానే నిలిచిపోతుండడంతో ఈ ప్రాంత వ్యవసాయం రైతాంగం సాగునీరు లేక తమ విలువైన పంట భూములను పడావు భూములుగానే వదిలేయాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఈ ప్రాంత వ్యవసాయ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అసంపూర్తిగా ఆగిపోయిన బునాదిగాని కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగానికి ఏ మేరకు సాగునీటి వనరులను కల్పించి అన్నదాతలకు ఆపన్నహస్తం ఏ మేరకు అందిస్తారో వేచి చూడాల్సిందే.











# నేడు ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

*హాలియా, ప్రభాతవార్త, మే 31:*

హాలియా మున్సిపాలిటీలోని శ్రీ సీతారామచంద్రస్వామి సహిత శ్రీ భక్తాంజనేయస్వామి అలయంలో శ్రీ హనుమాన్ జయంతి మహోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు అలయ కమిటీ అధ్యక్షులు మేడేపల్లి మోహన్‌గరవు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా అంజనేయస్వామి అలయంలో తెల్లవారూజామున గణపతి పూజ, స్వస్థవాచనం, కలశఅవాహనం, ఉదయం 108 కలశములచే స్వామివారికి పంచామృతాభిషేకాలు, అలంకరణ అష్టోత్తరములచే తమల పాకులతో అర్చన, ప్రసాద వితరణ, నూతన అలయ నిర్మాణ నమూనా చిత్ర అవిష్కరణ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం భక్తులకు మహా అన్నదానం సాయంత్రం హాలియా పురవీధుల్లో అంగరంగవైభవంగా శ్రీ హనుమాన్ శోభయాత్రను నిర్వహించనున్నట్లు



పేర్కొన్నారు. అలయాన్ని ఇప్పటికే విద్యుత్ దీపాలతో ప్రధాన సెంటర్ వరకు ఇరువైపులా అలంకరించారు. కావునా హాలియా మున్సిపాలిటీ పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వారి వెంట సుధాకర్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, చిననారాయణ తదితరులు ఉన్నారు.

## బీఅర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు చంద్రుడికి ప్రధానం

*హాలియా, ప్రభాతవార్త, మే 31:*




డాక్టర్ బీఅర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని అనుముల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు జటావత్‌చంద్రుడునాయక్‌కు బీఅర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు2024ను శుక్రవారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గాన సభలో జరిగిన కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులుకొంగటి లక్ష్మినారాయణ అందజేశారు. సమాజంలో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారికి ఈఅవార్డులు ఇవ్వనున్నటు నిర్వాహాకులు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు చంద్రుడు పాఠశాల విద్యార్థులకు ఉచితంగా గురుకుల కోచింగ్‌లు ఇప్పించడం, దాతల ద్వారా పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించడలో కృషి చేసేవారు. చంద్రుడనిఇ పలువురు ఈసందర్భంగా అభినందించారు.కార్యక్రమంలో కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యురాలు డాక్టర్ ఎస్పీ భారతి, హిరో డైరెక్టర్ శివకంఠమనేనీ, జబర్ధస్ట కమెడియన్ సహాతేజ్, కళానిలయం సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుష్పలత, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను పునప్రారంభించాలిన ఎమ్ఈవోకు వినతి

*హాలియా, ప్రభాతవార్త, మే 31:*



అనుముల మండలం కొరివేనిగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పునప్రారంభించాలని గ్రామ ప్రజలు శుక్రవారం అనుముల మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు.కొన్ని అనివార్య కారణాల వల్ల పాఠశాలను మూసివేయడం జరిగిందని, ఈరోజుల్లో కార్పొరేట్ స్కూల్‌లో చదివించాలంటే గ్రామంలో ఉన్న సామన్యకుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతూ అధిక ఫీజులు కట్టలేక స్కూల్‌కు పిల్లలను పంపించే పరిస్థితి లేదన్నారు. కావునా మండల విద్యాధికారి దయ ఉంచి గ్రామస్థుల నిర్ణయం మేరకు ప్రాథమిక పాఠశాలను పున ప్రారంభించాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో శంకర్, వంశీ, అంజయ్య, రామలింగం, అంజి, నారాయణ, అంజయ్య, రవి, పురుషోత్తం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## పాపను కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు

**బీబీనగర్, మే 31 ప్రభాతవార్త** బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామానికి చెందిన మహహ్మద్ అజీజ్ కుమార్తె మహ్మద్ ముష్కాన్(3) బుధవారం రాత్రి కన్పించడం లేదని గురువారం అమ్మమ్మ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా, ఎస్ఐ ఎన్.రమేష్ కేసు ధర్యాప్తులో భాగంగా పాప ఆచూకీ కోసం బీబీనగర్ పోలీసులు రఫిక్‌తో పాటు వెతుకుతూ ఉండగా ఉయ్యాలకుంటకు పోయే దారిలో రోడ్డు పక్కన బర్ల కొట్టం దగ్గర పనిచేయు వారి వద్ద ఎవ్వరో తప్పిపోయి వచ్చిన పాప ఉందని చెప్పారు. వెంటనే అక్కడికి వెళ్లి పాపను గుర్తించారు. గురువారం సాయంత్రం డిసిపి రాజేష్ చంద్ర చిన్నారిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా బీబీనగర్ పోలీసులను డిసిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి రవికిరణ్‌రెడ్డి, సిఐ ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఐ రమేష్ తదితరులున్నారు.



## నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు



**హాలియా, ప్రభాతవార్త, మే 31:** నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామిన అగ్రికల్చర్ ఏడీఏ సందీప్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం హాలియా మున్సిపాలిటీలోని పలు ఎరువుల దుకాణాలను అకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని విత్తనాలు విక్రయించేటప్పుడు రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని తెలిపారు. విత్తనాల అమ్మకాలకు సంబంధించిన రికార్డును తప్పనిసరిగా రాయాలని రోజువారి రైతులకు విక్రయించే వివరాలు ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని వారు అదేశించారు. వారి వెంట మండల వ్యవసాయాధికారి సరిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

*హాలియా, ప్రభాతవార్త, మే 31:*

హాలియా సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు 33 కెవీ హాలియా ఫీడర్ లైన్ మరమ్మతుల కారణంగా విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనున్నట్లు హాలియా విద్యుత్ ఏఈ బాలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాలియా సబ్‌స్టేషన్ నుంచి 11 కెవీ ఇబ్రహీంపేట ఫీడర్ పరిధిలో ఉన్న ఇబ్రహీంపేట, పాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ గృహా, వాణిజ్య వినియోగదారులు, రైతులు విద్యుత్ అధికారులకు సహాకరించాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నేరేడుచర్ల మే 31 ప్రభాతవార్త** నేరేడుచర్ల పట్టణంలో జాన్‌పహాడ్ రోడ్డు నందు రోడ్డు వెడల్పులో భాగంగా నేరేడుచర్లటౌన్ 1 ఫీడర్ కింద రాఘవేంద్ర మిల్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలోని ట్రాన్స్‌ఫార్మర్‌ల పరిధిలో విద్యుత్ స్థంభాలు మార్చు పనులు చేయడం వలన జూన్ 1 శనివారం ఉదయం 8గం.ల నుండి మద్యాహ్నం 11గం.ల వరకువిద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ శుక్రవారం సాయంత్రం తెలిపారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి

*కేతేపల్లి, మే 31, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం భీమారం గ్రామానికి చెందిన అవిరెండ్ల ఉపేందర్‌రెడ్డి కులము మాదిగ వయస్సు (30) సంవత్సరాలు వృత్తి వ్యవసాయం గత కొంత కాలంగా ఆర్థికంగా ఇబ్బందులు ఉండి, అప్పులు అధికం కావడం వలన మనస్థాపం చెంది గురువారం రాత్రి 9 గంటలకు ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించగా డాక్టర్ పరిశీలించి చనిపోయారని నిర్ధారించారు. మృతుడు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివతేజ తెలిపారు.

## నీటి ట్యాంకులో పడి మహిళ మృతి

*మోత్కూర్ ప్రభాతవార్త:*



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో గాంధీనగర్ కాలనీకి చెందిన కూరేళ్ల పాపమ్మ(60) శుక్రవారం ఉదయం నీటి ట్యాంకులో పడి ఉదయం మరణించింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నీటి హౌస్ ట్యాంకులో పడి తలనీటిలో ములగడంతో అప్పటికప్పుడే శ్వాసాడక మహిళ మృతి చెందింది.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



మోటకొండూర్ విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని మాటూర్ శాఖంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని మాటూరు గ్రామ పంచాయతీ పరిధిలోని సాకంపల్లి గ్రామంలోని రైతు సాపిడి ఉపేందర్‌కు సంబంధించిన ఆవు వ్యవసాయ క్షేత్రంలో మేత మేస్తూ ప్రక్కన ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌కు తగిలి విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే ఆవు మృతి చెందింది. అది చూసిన రైతు కన్నీరు కారుస్తూ సుమారు ఆవు విలువ రూ.50వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని ఉపేందర్, గ్రామస్తులు అధికారులను కోరారు.

## ప్రమాదవశాత్తు గడివాము దగ్ధం

–పక్కనే కట్టేసి ఉన్న పాడి గేదేలకు తీవ్ర గాయాలు

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*





ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమై పక్కనే కట్టేసిన పాడి గేదేలకు త్రీవ గాయాలైన సంఘటన భువనగిరి మండలం మన్నెవారి పంపు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... భువనగిరి మండలంలోని మన్నెవారిపంపు గ్రామానికి చెందిన వి.సురేష్ వ్యవసాయ క్షేత్రం వద్ద గడ్డివాము ఉంది. దాని పక్కనే ఉన్న పశువుల కొట్టంలో పాడి గేదెలను కట్టేసి ఉండగా శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో ప్రమాదవశాత్తు గడ్డివాము కాలిపోయి పక్కనున్న పాడిగేదెలకు తీవ్ర గాయాలు అయ్యాయి. విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేయగా సరియైన సమయంలో సంఘటన స్థలానికి చేరుకొని పాడి గేదెలను ప్రమాదం నుంచి కాపాడినట్లు తెలిపారు. ప్రమాదంలో సుమారు రూ.20వేల గడ్డివాము నష్టం, రూ.లక్ష విలువ చేసే పాడి గేదెలు తీవ్ర గాయాలైనట్లు రైతు సురేష్ తెలిపారు.




# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

కోదాడ (ప్రభాతవార్త):

మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు పంది కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉచిత వాలీబాల్ శిక్షణను సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి నామా నరసింహారావు, ఎంబిఎం బ్లడ్ డోనర్స్ ట్రస్ట్ అధ్యక్షుడు మాతంగి సురేష్, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి నామా నరసింహారావు ఎంబిఎం బ్లడ్ డోనర్స్ ట్రస్ట్ అధ్యక్షుడు మాతంగి సురేష్, కబడ్డీ అసోసియేషన్ సభ్యులు మాతంగి సైదులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడాకారులు వ్యాయామంతో మంచి లక్షణాల అలవర్చుకోవాలని క్రీడల ద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. చెడు వ్యసనాలకు లోను కాకుండా మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, పుట్టిన ఊరికి, కన్న తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సరైన క్రీడల వసతి లేక ఎందోమంతి క్రీడాకారులు మరుగున పడిపోతున్నారని, వారికి వెలికి తీయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు మురళి సీన్సు, యాకోబు, తరుణ్, వంశీ, రవిబాబు, దిలీప్, సత్యం, కార్తీక్, రవితేజ, చైతన్య, కమలహాసన్, నాగచైతన్య, నాగ పృథ్వి, సందేశ్, కోచ్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు జూన్ 7లోపు పూర్తి చేయాలి

కోదాడ (ప్రభాతవార్త):



విద్యా సంవత్సరం జూన్ 12 నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆర్డీఓ సిహెచ్.సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల నిర్వహణ బడిబాటపై సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. జూన్ 7 వరకు అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ 3 నుండి 19 వరకు జరిగే బడిబాటలో రెవెన్యూ పంచాయతీరాజ్ శిశు సంక్షేమ అంగన్వాడీ శాఖలు విద్యాశాఖతో సమన్వయమై భాగస్వాములు కావాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలన్నారు. బడి అందరి బాధ్యత అని అమ్మ ఆదర్శ కమిటీలు పాఠశాల బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తహసీల్దార్ సాయి గౌడ్, ఎంపీడీఓ, కోదాడ పట్టణ సీఐ రాము మెప్మా పీడీ, ఏపీఎంలు, ఎంపీఈవోలు అంగన్వాడీ సూపర్వైజర్లు ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

## గద్దె రామారావు సేవలు మరువలేనివి

-అనంతగిరి మండల ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు

అనంతగిరి (ప్రభాతవార్త):

అనంతగిరి మండలం వాయిల సింగవరం గ్రామంలో శుక్రవారం గ్రామ మాజీ సర్పంచ్, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గద్దె రామారావు 9వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సంద్భంగా ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కోదాడ నుండి సింగవరం గ్రామానికి రోడ్డు, వాగు బ్రిడ్జి హరిజనులకు వెనుకబడిన వర్గాలకు కాలనీ ఇండ్లు గ్రామానికి కరెంట్, ప్రతి ఒక్క రైతుకు పట్టాదారు పాసు పుస్తకాలు, త్రిపురవరం బ్యాంకు నుండి ఋణాలు, గ్రామంలో రామాలయం గుడి నిర్మాణం చేయించి, హై స్కూల్ నిర్మాణంతో తన పాత్రను పోషించి అందరికీ ఆదర్శంగా నిలిచాడన్నారు. ఈ సందర్భంగా రామారావు సింగవరం గ్రామానికి చేసిన సేవలను పలువురు నాయకులు, గ్రామస్తులు శ్లాఘించారు.



ఈ కార్యక్రమంలో తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు, మిల్లు వెంకటయ్య, తెల్లబల్లి సొసైటీ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, కొల్లు సుబ్బారావు, నందిగామ శ్రీనివాస్, గుండ్లపల్లి వెంకన్న, గద్దె చినరామారావు, కొండేటి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట విజయవంతం చేయాలి

-పీడీ డిఆర్డీవో

మునగాల (ప్రభాతవార్త):



బడిబాట విజయవంతం చయాలని పిడిఆర్డిఓ మధుసూదన్ రాజు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బడి బాట కార్యక్రమం అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలపైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు త్వరగా పూర్తి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మొత్తంలో విద్యార్థులను చేర్పించాలి. ప్రభుత్వం ఉచితంగా సప్లై చేస్తున్న డ్రెస్, బుక్స్, నోట్ బుక్స్ ఇతర సౌకర్యాలు ఉన్నత చదువులు చదువుకున్న టీచర్లు ఉంటారని, తద్వారా విద్యార్థులు చదువు, జ్ఞానం పెరుగుతుంది అనే విషయం తెలుపాలి. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఈఓ ప్రత్యేక అధికారి శిరీష, మండల తహసిల్దార్ వి.ఆంజనేయులు, మండల పంచాయతీ అధికారి ఎన్.భూపాల్ రెడ్డి, పర్యవేక్షకులు డి.విజయలక్ష్మి, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రాజు, ఏఈ సత్యనారాయణ, శ్రీనివాస్, ఏపీఎం నగేష్, అందరూ హెడ్ మాస్టర్లు, అందరూ పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘం లీడర్లు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోహిణి ప్రభావంతో మునగాల మండలం

మునగాల (ప్రభాతవార్త):

రోహిణి ప్రభావంతో మునగాల మండలంలో అధిక ఉష్ణోగ్రత నమోదు కావడంతో బయటికి వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. దీంతో ప్రధాన సెంటర్లు జనం లేక రోడ్లు వెలవేల బోతున్నాయి. మునగాల మండలంలో రోహిణి కార్తె ముందు జిల్లాలోనే అత్యధిక ఉష్ణోగ్రత శాతం నమోదైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇటీవల వర్షపాతానికి కొంతమేరకు వాతావరణం చల్లబడి ఊపిరి పీల్చుకున్న ప్రజలకు మరో మారు వేసవి ప్రభావం చూపడంతో పిల్లలు పెద్దలు ఉక్కపోతకు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఉదయం 8 గంటల నుండి వేసవి తాపానికి గురవుతున్నారు. దీంతో అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం సమయంలో ప్రజలు బయటికి రావద్దని అధికారులు తెలియచెప్పరు. శుక్రవారం మునగాల మండలంలో 46.4శాతం ఉష్ణోగ్రత నమోదు అయిందన్నారు.



## బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

నడిగూడెం,మే31,(ప్రభాతవార్త :



బడిఈడు పిల్లలను గ్రామాల్లో గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని మండల అభివృద్ధి అధికారి సయ్యద్ఇమామ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబంధించి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆదర్శ పాఠశాలల్లో పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జూన్ 5లోపు పనులను పూర్తి గావించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు వేగవంతం చేయాలన్నారు. బడిబాటను జూన్ 3 నుంచి నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి దుర్గాప్రసాద్, నోడల్ అధికారి రామారావు, పంచాయతీ రాజ్ ఏఈ రంగారావు, ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, ఏపీవో రామలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్స్ గోవర్ధన్, గురుస్వామి, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణనను చేపట్టాలి

నడిగూడెం,మే31,(ప్రభాతవార్త :

శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ వ్యాప్తంగా బీసీ కులగణనను చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం కోదాడ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు మండవ నాగమణి కోరారు. హడావుడిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం లేదన్నారు. జనగణనతో పాటు కులగణన కూడా చేపట్టి ఆయా కులాలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్‌లను కల్పించాలన్నారు. ప్రస్తుతం ఉన్న 20 శాతం స్థానిక సంస్థల్లో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 45 శాతానికి పెంచాలని కోరారు. లేనిపక్షంలో బీసీలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయవద్దని సూచించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీసీలకు వ్యతిరేకమని అన్నారు. పదేండ్ల కాలంలో బీసీలకు ఒక్క సంక్షేమ పథకం కూడా ప్రవేశపెట్టి అమలు చేయలేదని అన్నారు. ఆందోళన చేపట్టినప్పటికి స్పందించలేదని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం హస్టళ్లలో మరమ్మత్తులకు కనీసం రూ.20కోట్లు కేటాయించి మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. సౌకర్యాలను కల్పించాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించనున్నట్లు తెలిపారు.

## నకిలీ వైద్యుని అరెస్ట్

కోదాడ (ప్రభాతవార్త):

నకిలీ ధ్రువపత్రాలతో వైద్యశాలను ప్రారంభించి వైద్యం చేస్తున్న ఒక డాక్టర్‌ను పట్టణ పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. పట్టణ సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన వన్నా ప్రవీణ్ ఉక్రెయిన్‌లో ఎంబిబిఎస్ పూర్తి చేసి తెలంగాణ మెడికల్ కౌన్సిల్ పరీక్ష ఉత్తీర్ణత సాధించకుండానే పట్టణంలో హృదయాలయ వైద్యశాలను ప్రారంభించి వైద్యం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ పరీక్షను పూర్తి చేయకుండానే వేరొకొ డాక్టర్ పేరుపై గల సర్టిఫికెట్‌ను మార్ఫింగ్ చేసి తన పేరుపై వైద్యశాల రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో మెడికల్ కౌన్సిల్ వారి విచారణలో ఫోర్జరీ విషయం బయటపడడంతో సదరు వైద్యశాలను సీజ్ చేసి వైద్యుని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో 3రోజుల తెలంగాణ ఆవిర్భావ ముగింపు వేడుకలు

### ఈ వేడుకలలో ప్రతి తెలంగాణ బిడ్డ పాల్గొనాలి

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,

### మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

**దేవరకొండ, మే 31, ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ పాల్గొనాలని బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆహ్వానించారు. శుక్రవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ అంటే కెసిఆర్, బిఆర్ఎస్ అని పేర్కొన్నారు. దశాబ్ధాల స్వరాష్ట్రం కలను సాకారం చేసిన పార్టీగా బిఆర్ఎస్ నిలుస్తుందన్నారు. ఇందుకోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరణ నిరాహార దీక్ష చేసి అనేక పోరాటాలు, త్యాగాలతో తెలంగాణను సాధించుకున్న కెసిఆర్ ఆధ్వర్యంలో మూడు రోజుల కార్యక్రమాలను విజయవంతం చేద్దామని పార్టీ శ్రేణులకు రమావత్ రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా కార్యకర్తలు పార్టీ అందించే సూచనలను అనుసరించి ముగింపు వేడుకలలో పెద్ద ఎత్తున్న పాల్గొని ఎక్కడికక్కడ విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు, నాయకులకు రవీంద్ర కుమార్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**జూన్ 1 :** మూడు రోజుల ఉత్సవాలలో భాగంగా జూన్ 1వ తేది సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అమర జ్యోతి వరకు అమరవీరులకు నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి



బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరవుతున్నారు. వారితో పాటు తెలంగాణ ఉద్యమకారులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని తెలిపారు.

**జూన్ 2:** జూన్ రెండో తేదినపార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఆవిర్భావ దినోత్సవ సంబరాలను నిర్వహించనున్నట్లు రవీంద్రకుమార్ పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు జాతీయ జెండాతో పాటు, పార్టీ జెండాను పార్టీ అధినేత కెసిఆర్ ఎగరవేస్తారన్నారు. అనంతరం పార్టీ శ్రేణుల సమావేశాన్ని ఉద్దేశించి, ప్రసంగించనున్నారని తెలిపారు.

**జూన్ 3:** మూడో తేదిన జిల్లాలలో పార్టీ అద్యక్షులు ఆధ్వర్యంలో సమావేశాలు, పార్టీ జెండా ఆవిష్కరణ, అనంతరం ఆస్పత్రులలో, వృద్ధాశ్రమాలలో పండ్ల పంపిణీ, ఆహార పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. పార్టీ ప్రకటించిన కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా చూడాలని, దశాబ్ది ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు.

### తెలంగాణ అధికారిక చిహ్నం మార్పుపై రవీంద్ర కుమార్ ఫైర్

తెలంగాణ అధికారిక చిహ్నంపై రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేయడంపై బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మండిపడ్డారు. తెలంగాణ ఖ్యాతికి నిదర్శనమైన చార్మినార్, రామప్ప దేవాలయం, కాకతీయ తోరణంను రాష్ట్ర చిహ్నం నుంచి తొలగించడంపై ఆయన ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది మూర్ఖపు ఆలోచనలకు చిహ్నాల తొలగింపే నిదర్శనం అన్నారు. కాకతీయ కళాతోరణం, చార్మినార్ చిహ్నాలు అంటే ఎందుకంత కోపం అని ప్రశ్నించారు. వెయ్యివేల సంస్కృతిక వైభవానికి చార్మినార్, కాకతీయ కళాతోరణం చిహ్నాలు అని, వెలకట్టలేని తెలంగాణ అస్తిత్వానికి నిలువెత్తు ప్రతికలుగా నిలిచాయన్నారు. విశ్వ నగరంగా ఎదిగిన హైదరాబాద్‌కు కాకతీయ కళాతోరణం సిరి సంపదలతో వెలుగొందిన తెలంగాణ నేలకు నిలువెత్తు సంతకం అని రవీంద్రకుమార్ కొనియాడారు. తెలంగాణ అధికార చిహ్నం నుంచి వీటిని తొలగించడం అంటే రాష్ట్ర చరిత్ర చెరిపేయడం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గుండెల గాయపరచడమే అని పేర్కొన్నారు. 10ఏళ్ళుగా ప్రభుత్వం చిహ్నంపై యావత్తు తెలంగాణ సమాజం ఆమోద ముద్ర ఉంది. సబ్బండ వర్గాల మనసు గెలుచుకున్న సంతకం ఉంది. కెసిఆర్‌కు పేరు రావద్దని, కెసిఆర్ పేరు తెలంగాణలో వినబడొద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూర్ఖపు నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. 10ఏళ్ళలో జరిగిన అభివృద్ధిని గుర్తించకుండా మొండి వైఖరితో కాంగ్రెస్ వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ సమావేశంలో గాజుల ఆంజనేయులు, నీల రవికుమార్, గాజుల రాజేష్, వేముల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన కెసిఆర్

*మఠంపల్లి మే 31 ప్రభాతవార్త*

ఫోన్ ట్యాపింగ్ విషయంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పలువురు నేతల ఫోన్లను ట్యాప్ చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేశారని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. శుక్రవారం ఆయన మండలకేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐటియుసి నాయకుడు ఊదర వెంకన్నతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారంలో ఉన్నపుడు తనను ఎవరు విమర్శ చేయకూడదని విమర్శ చేసిన వారి ఫోన్లను ట్యాప్ చేసి పరిపాలనను ఆటవికంగా కొనసాగించాడని, ప్రస్తుతం ఆయన వల్ల ఎంతో మంది ఉన్నతాధికారులు ఊచలు లెక్కపెట్టాల్సి వచ్చిందని అది కెసిఆర్ పుణ్యమే అన్నారు. రాజకీయంగా తన ప్రత్యర్థులను ఎదుర్కోలేక అడ్డదారిలో అధికారాన్ని కొనసాగించాలని కెసిఆర్‌లాంటి ఉద్యమకారుడు ఇలాంటి నీచమైన పనులు చేయడం దురదృష్టకరమన్నారు. హుజూరాబాద్, దుబ్బాక, మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచేందుకు ఆయన



చేసిన నీచ రాజకీయాలను గమనిస్తే ఇలాంటి వ్యక్తి రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిండా అని ప్రజలు విసుగు చెందుతున్నారన్నారు. చైతన్యవంతమైన తెలంగాణ యువత, ముఖ్యంగా బిఆర్ఎస్‌లో ఉన్న నేతలు తమ నాయకుడిని ప్రశ్నించాలని లేదా పార్టీ నుంచి బయటకు రావాలని ఆయన హితవు పలికారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి

*కేతేపల్లి, మే 31, ప్రభాతవార్త:*




కేతేపల్లి మండల పరిధిలోని వివిధ అదికృత విత్తనాలు ఎరువుల దుకాణాలను నకిరేకల్ సహాయ వ్యవసాయ పంచాలకులు రామారావు నాయక్ తనిఖీ చేసి రైతులకు ఎరువులను తప్పనిసరిగా ఈపోస్ ద్వారానే అమ్మాలని ఆదేశించటం జరిగింది. ఎరువుల వాస్తవ నిల్వలకు ఈపోస్ మెషిన్ నిల్వలకు ఇలాంటి తేడా లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించటం జరిగింది. అనంతరం డీలర్స్ సమావేశం నిర్వహించి ప్రస్తుత వానాకాలం సమీపిస్తున్నందున అందరు డీలర్స్ కూడా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మరియు పురుగుమందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఎంఆర్‌పి ధరకే అమ్మాలని ఆదేశించారు. విత్తనాలు ఎరువులకు సంబంధించిన బిల్స్, స్టాక్ రిజిష్టర్స్ తప్పనిసరిగా రోజువారీ అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. డీలర్స్ నకిలీ విత్తనాలు అమ్మరాదని ఒక వేళ ఎవరైనా అలాంటి కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించటం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంఏఓ పురుషోత్తం, ఏఈఓ బాలరాజ్, వీరేష్, ఉమేష్ డీలర్స్ పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ వృత్తికే కానీ వయస్సుకు కాదు : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

*చౌటుప్పల్, మే 31 ప్రభాతవార్త*

ఉద్యోగ విరమణ అనేది వృత్తికే కానీ వయస్సుకు కాదని ప్రతి ఉపాధ్యాయుడిని ఉద్యోగ వివరణ సహాజమేనని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. శుక్రవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన కానుగుల సత్యవతి వెంకటయ్యలను ఘనంగా సత్కరించారు. గత 41 సంరాలుగా ఉత్తమ క్రమశిక్షణతో సత్యవతి ఈ ప్రాంత విద్యార్థులకు అందించిన విద్యాబుద్ధులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, రామాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళి, బాల్యం వెంకటాచలపతి, మోటె సత్తయ్య, మేడి యాదయ్య, వి.బిక్కు, వర్కాల కిషోర్, ఆవుల ఏసు, ఊడుగు శ్రీనివాస్, కానుగుల వెంకటయ్య, ఎండి.హన్నుబాయి, బొడిగె బాలక్రిష్ణ, కానుగు శేఖర్, శ్రీశైలం, యాదయ్య, ఎజాజ్, వెంకటేశం, జమీర్, కృష్ణ, రాకేష్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నర్సిరెడ్డి, ముత్యాలు తదితరులున్నారు.



## జూన్ 9న కంఠమహేశ్వర స్వామి పండుగ

*హుజూర్‌నగర్‌టౌన్ మే 31 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్డులో ఉన్న గౌడ కులదైవం కంఠమహేశ్వరస్వామి ఆలయంలో జూన్ 9న జరిగే పండుగను జయప్రదం చేయాలని గౌడ కుల నాయకులు ఏకగ్రీవంగా శుక్రవారం తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా నిర్వహించే కంఠమహేశ్వరస్వామి పండుగకు గౌడ కుటుంబం నుంచి రూ.300లు కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ద్వారా సేకరించడం జరుగుతుందని అందరు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో గౌడ సంఘం నాయకులు వల్లపుదాసు కృష్ణ, నర్సింగ్ వెంకటేశ్వర్లు, పాలకూరి బాబు, బెల్లంకొండ చిరంజీవి, బత్తిని మల్లయ్య, ఎరగాని శ్రీనివాస్, ఎరగాని గురవయ్య, కుక్కడపు బాలకృష్ణ, తండు సాయిరాం, బెల్లంకొండ అమర్, బెల్లంకొండ శ్రీనివాస్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఎలకవెంకటేశ్వర్లు, సోమగాని నర్సింహ, ఎరగాని సురేష్, అయిల వెంకన్నగౌడ్, ఎరగాని గురవయ్య, కోల మట్టయ్య, తండు వీరయ్య, తండు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి మే 31 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమ ంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభా చార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిండు ప్రాణాన్ని బలికొన్న రెండు ప్రైవేట్ హాస్పిటల్స్

- వైద్యుల నిర్లక్ష్యం వలన బలైపోయిన మహిళ
- ప్రాణాలు కాపాడాల్సిన డాక్టర్లే ప్రాణాలు తీస్తే ఎలా?
- బంధువుల నిరసనతో ఉద్రిక్తత వాతావరణం
- హాస్పిటల్‌కి చేరుకొని నిరసన అధిగమించిన పోలీసులు

వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

నగరంలో రెండు ప్రైవేట్ హాస్పిటల్‌లో మధ్య నిండు ప్రాణం బలైపోయింది. వైద్యం అందించక ఒక హాస్పిటల్. డబ్బులు కట్టలేదని మరొక హాస్పిటల్ రెండు హాస్పిటల్ మధ్యలో ఓ మహిళ ప్రాణాలు గాల్లో కలిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ రోజురోజుకు ప్రైవేట్ హాస్పటల్స్ మితిమీరిపోతున్నయి. వైద్యుల్ని దేవునితో సమానంగా కొలుస్తారు. కానీ ఇక్కడ వైద్యులు యమధర్మరాజుల ప్రవర్తిస్తున్నారు. ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన వైద్యులే ఇలా! చేస్తే ఎలా! అంటున్నారు. పేషెంట్ బంధువులు అంటున్నారు. వివరాల్లోకి వరంగల్ నగరంలోని నర్సంపేటకు వెళ్లే రోడ్డులో సంరక్ష హాస్పిటల్‌లో గత నెల 11వ తేదిన వాణి (42) అనే మహిళ కిడ్నీ సమస్యతో సంరక్ష హాస్పిటల్‌కు వైద్యం కోసం వచ్చిన వాణికి ఆపరేషన్ చేపిస్తే సరిపోతుందని వైద్యులు చెప్పారు. దీంతో రోగికి ఆపరేషన్ చేయించారు. అయితే ఆపరేషన్ వికటించి రోగి పరిస్థితి విషమంగా మార దంతో హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించాలని సంరక్ష యాజ మాన్యం చేతులెత్తేశారు. దీంతో రోగి బంధువులు ఆందోళనకు దిగారు. అయితే యశోద ఆసుపత్రిలో అయ్యే ఖర్చు మొత్తం సంరక్ష యాజమాన్యం రోగి బంధువులకు లిఖితపూర్వకంగా రాసిచ్చారు. వెంటనే రోగిని హైద రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. యశోద ఆసుపత్రిలో ఐదు రోజులు వైద్యం అందించిన డాక్టర్లు సంరక్ష యాజమాన్యం డబ్బులు కట్టడం



లేదని నిన్న రాత్రి వైద్యం ఆపడంతో రోగి మృతి చెందింది. వాణి మృతి చెందడంతో...మృతదేహాన్ని సంరక్ష హాస్పిటల్‌కి తరలించి హాస్పిటల్ లోనే దహన సంస్కారాలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. సంరక్ష హాస్పిటల్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. రోగి పరిస్థితి విషమించడంతో వెంటనే యశోధ ఆసుపత్రికి తరలించి చేతులు దులుపు కున్నారని మృతి చెందిన రోగి కూతురు వాపోయింది. వైద్యం అందించడం లేదని సంరక్ష యాజమాన్యానికి ఎన్నిమార్లు కాల్ చేసిన ఎవరు స్పందించలేదని కన్నీరుమున్నీరుగా విలపించింది. రోగిని తరలించే వరకు తమదే బాధ్యత అని లిఖితపూర్వకంగా పత్రం రాసిచ్చి కూడా తన తల్లి మృతికి కారకులు అయ్యారని మండిపడింది. అందుకే సంరక్ష ఆసుపత్రిలోనే తన తల్లిని మృతదేహాన్ని దహన సంస్కారాలు నిర్వహిస్తామని తెలిపారు. అక్కడకు పోలీసులు చేరుకోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఇలా ప్రజల ప్రాణాలు తీసే డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం నిరసన చేస్తున్న మహిళ బంధువులు, వారి కుటుంబ సభ్యుల వద్ద పూర్తి వివరాలు సేకరించి పోలీ సులు కేసు నమోదు చేశారు. అనంతరం మహిళా డెడ్ బాడీని పోస్టుమార్టం పంపించడం జరిగింది.

# పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన పనులు పూర్తి చేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జూన్ 10వ తేది వరకు పాఠశాలల్లో చేపట్టిన మౌలిక సదుపాయాలు కల్పన పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన పనులు పురోగతి, బడిబాట కార్యక్రమంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివో, ఎంపివోలు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏపిఓ, ఏపిఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభ సమయానికి పాఠశాలలోల చేపట్టిన అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ 12వ తేదిన పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయని పిల్లలు పాఠశాలకు వస్తే తరగతులు నడుస్తాయి కాబట్టి పనులు పూర్తి చేయడానికి సాధ్యం కాదని, జూన్ 10వ తేది వరక అన్ని పనులు పూర్తి చేయాలని అన్నారు. వర్షాలు



వచ్చే అవకాశం కూడా ఉందని కాబట్టి పురోగతిలో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తయిన వెంటనే నివేదిక అందజేస్తే యాదృచ్ఛికంగా ఎంపీడీవోలతో, మండల ప్రత్యేక అధికారులతో తనిఖీ చేపిస్తామని తుదపరి నిధులు విడుదల చేస్తామని పేర్కొన్నారు. అధికారులుగా కాకుండా ఒక విద్యార్థిగా ఆలోచించి పాఠశాలల్లో కావలసిన మౌలిక వసతులు, అవసరాలు గురించి ఆలోచించాలని, ఇంకా ఎక్కడైనా పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం అవసరం ఉంటే 2వ తేది వరకు నివేదిక అందజేయాలని డీఈఓ ను ఆదేశించారు. ప్రతిపాదనలు మేరకు తక్షణమే నిధులు మంజూరు చేస్తామని సూచించారు.

పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల శాతం పెంపొందించేందుకు బడిబాట కార్యక్రమం చేపట్టాలని బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న పిల్లల వివరాలు సేకరించి వారి తల్లిదండ్రులక ప్రభుత్వ పాఠశాలల గొప్పతనం గురించి వివరించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 319 ప్రాథమిక పాఠశాలలో ఎల్ఈడి టీవీలు ద్వారా డిజిటల్ విద్యాభోదన జరుగుతుందని అన్నారు. అన్ని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని అనుభవజ్ఞులైన అన్ని అర్హతలున్న ఉపాధ్యాయులున్నారని నాణ్యమైన విద్యాభోధన అందించడం జరుగుతుందని తల్లిదండ్రులకు తెలియ చేయాలని అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో 5 తరగతి వరకు చదివిన విద్యార్థులు జిల్లా పరిషత్ పాఠశాలలో చేరే విధంగా చూడాలని పద తరగతి పూర్తయిన విద్యార్థులు ఏఏ కళాశాలల్లో



చదువుతున్నారనే విషయాల గురించి నివేదిక తయారు చేయాలని అన్నారు. కొంతమంది బాలికలు పదవతరగతి పూర్తి అవడంతో చదువు మాన్పిస్తున్నారని వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి చదివించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఎంపిడిఓలు, విద్యాశాఖ అధికారులు, ఎస్ఐ, ఎన్జిఓలు, అంగన్వాడి సూపర్ వైజర్లు, మండల క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, సహాయ కార్మిక శాఖాధికారులు, బిసి, ఎస్సి, గిరిజన వసతి గృహ సంక్షేమ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి విద్యార్థుల డ్రాప్ అవుట్స్ తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీలు, మండల మహిళ సమాఖ్య సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్లను, ప్రభుత్వ ఉపాధ్యాయులను, ఐకేపీ సంఘాలను భాగస్వాములను చేస్తూ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో చదువుతున్న విద్యార్థులు ఎంత మంది ఉన్నారు, అందులో బాలుర,బాలికల వివరాలు, పుట్టిన తేది, వారు ఏ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, ఏ తరగతి చదువుతున్నారు. తల్లిదండ్రుల వివరాలు, ప్రత్యేక అవసరాల పిల్లలు గుర్తించేందుకు ఇంటింటి సర్వే చేయాలని ఆదేశించారు. విలేజ్ ఎడ్యుకేషన్ రిపోర్టు లను తయారు చేసి తనకు అందించాలని ఆదేశించారు.కొంతమంది గ్రామస్థాయి దివ్యంగులైన పిల్లలను తల్లిదండ్రులు చదివించకుండ ఇంటిటి వద్దే ఉంచుతారని అలాంటి పిల్లల వివరాలు, చదువు మధ్యలో మానేసి పనులకు వెళ్తున్న పిల్లల వివరాలు సేకరించి ఒక నివేదిక అందించాలని అన్నారు. అవసరమైతే డిమాండ్ ను బట్టి ప్రత్యేక అవసరాల పిల్లలను ప్రత్యేక పాఠశాలలకు పంపే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మధ్యలో బడిగ మానేసిని పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కేజీబీవీ పాఠశాలలను అందంగా తీర్చి దిద్దాలి రాష్ట్రంలోనే భూపాలపల్లి జిల్లాలోని కేజీబీవి లు బెస్ట్ పాఠశాలలుగా అన్నారు. దూరప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ చదువుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కేజీబివి లలో కావలసిన మౌలిక వసతులు అన్ని కల్పించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. బాలిక విద్యా చాలా ముఖ్యమని ఆ దిశగా విద్యార్థులక భరోసా కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాం కుమార్, డిపిఒ నారాయణ రావు, డిఆర్డిఓ నరేష్, సెక్టరల్ అధికారి కిషన్ రావు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడీవోలు, ఎంపీవోలు, ఇంజనీరింగ్ అధికారులు, ప్రధాన ఉపాధ్యాయులు, ఏపీఎంలు, ఏపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## సర్కార్ బడులను బలోపేతం చేయాలి

చింతలపాలెం మే 31 ప్రభాతవార్త

రా ష్ట్రంలో నూతనంగా ఏర్పడిన సర్కార్ బడులను మరింత బలోపేతం చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపిడివో పవన్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని రైతు వేదిక నందు మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులతో, ఆయా గ్రామ పంచాయితీల కార్య దర్శులతో, వీఓఏలతో మండల విద్యాధికారి సైదానాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈనెల 3నుండి 19వ వరకు అన్ని గ్రామాలలో వాడ వాడనా బడిబాట కా ర్యక్రమం చేపట్టి పిల్లలకు, తల్లిదం డ్రులకు ప్రభుత్వ విధానాలు తెలియ జెప్పాలన్నారు. పాఠశాలలు ప్రారంభవుతున్న సమయంలో ఉపాధ్యాయులు క్రమశిక్షణతో ఉంటూ తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీలా ్దర్ సురేందర్‌రెడ్డి, డిఆర్‌పి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## టీజేయు మండల అధ్యక్షునిగా షేక్ బురాన్ ఎన్నిక

తుర్కపల్లి ప్రభాతవార్త:



టీజేయు తుర్కపల్లి మండల అధ్యక్షునిగా షేక్ బురాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెయం ఫంక్షన్ హాల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబా నియామక పత్రం అందజేశారు. నూతన కమిటీలో ఉపాధ్యక్షుడుగా జివిలికపల్లి మహేష్, ప్రధాన కార్యదర్శిగా పుట్ట ఆంజనేయులు, సహాయ కార్యదర్శిగా తునికి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా అంబటి పృథ్విరాజ్, కార్యవర్గ సభ్యులుగా వంగాల ఉదయ్ కుమార్, పిడుగు బాబును ఎన్నుకున్నారు.

## రేణిగుంటలో జెల్ల పరమేష్ యువసేన సహాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన ఎర్ర యాదమ్మ ఇటీవల మరణించగా ఆ కుటుంబానికి జెల్లా పరమేష్ యువసేన తరపున పరమేష్ రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగేష్, రాజు, బొమ్మగాని ప్రభాకర్, ఉపేందర్, రంగ ప్రశాంత్, శేఖర్ రెడ్డి, రంగ రాజు, పెల్ల కృష్ణ, ప్రసాదన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెల్ల పరమేష్‌ను పలువురు అభినందించి కృతజ్ఞతలు చెప్పారు. మాజీ ఉపసర్పంచ్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. జెల్ల పరమేష్ సేవలు అభినందనీయమన్నారు.

## గ్రోమోర్ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

పాలకుర్తి, ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలో వానాకాలం సీజన్ ప్రారంభమైన సందర్భంలో జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మండల కేంద్రంలో గల మన గ్రోమోర్ సెంటర్‌ను సందర్శించారు. ఇందులో భాగంగా ఎరువుల దుకాణంలో జరుగుతున్న వివిధ పంటల విత్తనాల క్రయ విక్ర యాలను పరిశీలించి మండల రైతులకు వివిధ పంటల విత్తనాలను సరిపడా అందు బాటులో ఉంచాలని ఎరువులను సకాలంలో పంపిణీచేయాలని తెలియ చేశారు. రైతులకు విత్తనాలు ఎరువుల కొరత రాకుండా వ్యవ సాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఈకార్యక్రమంలో పాలకుర్తి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర పరుశరాంనాయక్, మండల రెవెన్యూ ఆఫీసర్ వెంకటేశం, మండల వ్యవసాయ అధికారి కె.శ్రీనివాస్‌రెడ్డి, పోలీసు సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్తినేని వెంకటేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# హత్య కేసులో నిందితుడి రిమాండ్

**చిట్యాల రూరల్, మే 31, (ప్రభాతవార్త):** చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో వృద్ధుడిపై దాడి చేసి హత్యచేసిన జవాజి శ్యామ్ అనే నిందితుడిని పోలీసులు శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. సిఐ కె. నాగరాజు, ఎస్ఐ డి. సైదాబాబు తెలిపిన కథనం ప్రకారం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన జవాజి శ్యామ్ అనే వ్యక్తి తనకు ఏ పని చేసినా కలిసి రావడం లేదని, పొలం వద్ద ఎన్ని బోర్లు వేసినా కూడా పడట్లేదని తనకు అదే గ్రామానికి చెందిన తాత వరుసయ్యే జవాజి సాయిలు (75) మంత్రాలు చేస్తున్నాడని అనుమానం పెంచుకున్నాడు. ఇటీవల వ్యవసాయ భూమి వద్ద మైసమ్మ పండుగ చేసిన శ్యామ్ మృతుడు సాయిలు కుటుంబాన్ని కూడా ఆహ్వానించారు. కాగా పండుగకు పిలిచినా సాయిలురాలేదని పండుగ మృతుడు సాయిలు తీసుకెళ్ళాడని అనుమానం మరింత పెంచుకున్నాడు. దీంతో తాను ముందుగానే అనుకున్న ప్రణాళిక ప్రకారంగా గురువారం మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో పొలం వద్ద తనతోపాటుగా తెచ్చుకున్న గొడ్డలితో సాయిలుపై విచక్షణరహితంగా దాడి చేసి హత్య చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో లొంగిపోవడంతో విచారణ అనంతరం నేరస్తుడు శ్యామ్‌ను శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు సిఐ కె.నాగరాజు, ఎస్ఐ డి. సైదాబాబు తెలిపారు.



# పత్తి విత్తనాలు రూ. 864 కంటే ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు

### నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

### పత్తి విత్తనాలు దుకాణాలను తనిఖీలు నిర్వహించిన పోలీసులు, వ్యవసాయ అధికారులు



**దేవరకొండ, మే 31, ప్రభాతవార్త:** రైతులకు పత్తి విత్తనాలు రూ. 864 ధర కంటే అధిక ధరలకు విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు హెచ్చరించారు. శుక్రవారం దేవరకొండలో పలు విత్తనాల దుకాణాలలో విస్తృత తనిఖీలు నిర్వహించి మాట్లాడారు. అనంతరం ఎరువులు, విత్తనాల స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు. వానాకాలం సీజన్ ఆరంభమవుతుండడంతో రైతన్నలకు అన్ని రకాల విత్తనాలను అందుబాటులో ఉంచాలని, నాణ్యమైన విత్తనాల అమ్మాలి అన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు రసీదు ఇచ్చి పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితేకఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ఎరువులు, విత్తనాలు కొన్న వెంటనే రైతులు ఫర్టిలైజర్ షాపుల నుంచి బిల్లులు తీసుకోవాలని తెలిపారు. దుకాణాల ముందు తప్పనిసరిగా ధరల పట్టిక ఏర్పాటు చేయాలని ప్రతి రోజు విత్తర నిల్వల వివరాలు నమోదుచేయాలని విత్తన డీలర్లను ఆదేశించారు. లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. అధిక ధరలకు విత్తనాలు విక్రయించిన అనుమతులు లేని విత్తనాలు అమ్మిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలలో దేవరకొండ ఏడిఏ శ్రీలక్ష్మి, వ్యవసాయ అధికారులు రవికుమార్, పాండు, లక్ష్మీ, నాగేశ్వర్‌రావు, వెంకన్న, శ్రావణి కుమారి, ఎస్ఐలు సైదులు, శోభన్‌బాబు, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# చిన్నకాపర్తిలో యువకుల ఘర్షణ... ఇంటిపై దాడి

### నలుగురికి తీవ్ర గాయాలు

### ఏడుగురిపై హత్యాయత్నం కేసు నమోదు

**చిట్యాల రూరల్, మే 31, ప్రభాతవార్త:** మద్యం మత్తులో యువకులు ఘర్షణ పడి ఓ ఇంటిపై దాడి చేసిన ఘటన చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. చిట్యాల ఎస్ఐ డి. సైదాబాబు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన రుద్రారపు బిక్షం కుమారులు మహేష్, ప్రవీణ్‌తోపాటు పలువురు యువకులు మరో యువకుడితో ఘర్షణ పడి దాడి చేస్తుండగా బొమ్మగోని పరమేష్ మధ్యలో వెళ్ళి వారిని విడిపించే ప్రయత్నం చేసి తన నివాసానికి వెళ్ళిపోయాడు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకున్న మహేష్, ప్రవీణ్‌లు తన తండ్రి బిక్షంతో పాటుగా మరో నలుగురు వ్యక్తులతో కలిసి మూకుమ్మడిగా కర్రలతో బొమ్మగాని పరమేష్, నివాసానికి వెళ్ళి పరమేష్ అతని తండ్రి నర్సింహులపై కర్రలతో దాడి చేశారు. ఈ ఘటనలో వారిద్దరితో పాటుగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైనాయి. గాయాలైన వారిని స్థానికులు చికిత్స నిమిత్తం ఓ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఇరువర్గాలు చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకోగా విచారణ చేసిన పోలీసులు బొమ్మగాని నర్సింహ నివాసంపై కర్రలతో వెళ్ళిదాడి చేసి హత్యాయత్నం చేశారని నిర్ధారించారు. రుద్రారపు ప్రవీణ్, రుద్రారపు మహేష్, రుద్రారపు బన్నీ, రుద్రారపు సాయి, వీరమళ్ళ చరణ్, వీరమళ్ళ జగదీష్, రుద్రారపు బిక్షంపలపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ పేర్కొన్నారు.

# విత్తన దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

**మునగాల (ప్రభాతవార్త):**



మునగాల మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను అధికారులు ఆకస్మికతనికి నిర్వహించారు. ఈ సందర్భంగా మునగాల మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈవో శిరీష మాట్లాడుతూ.. డీలర్లు నాణ్యమైన విత్తనాలు అందించాలన్నారు. రైతులకు కొనుగోలు బిల్లులు అందించా లన్నారు. విత్తనాల లభ్యత స్టాక్ బోర్డుతో రైతులకు తెలియపరచాలన్నారు. అనంతరం బిల్ బుక్కులు స్టాక్ రిజిస్టర్ విత్తన స్టాక్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏం.అనిల్ కుమార్, తహసీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలతో ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంటు

### ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు, నాయకులు

**నార్కట్‌పల్లి, మే 31 (ప్రభాతవార్త)**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంల పుట్టినరోజు సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని హైస్కూల్ ప్రాంగణంలో స్థానిక పార్టీ నాయకులు నిర్వహించిన ఛాంపియన్స్ క్రికెట్ టోర్నమెంటు ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగింది.మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య , పట్టణ శాఖ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయి పోటీలను ప్రారంభించారు.పార్టీ నాయకులు ఉత్సాహంగా బ్యాటు బంతితో కాసేపు సరగాదాగా ఆడి క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపారు. గత కొన్ని రోజులుగా ఎన్నికలు, ప్రచారాలు వంటి కార్యక్రమాలలో ఎంతో ఒత్తిడి గొని ఉన్న నాయకులు ఈ పోటీలతో కొంత ఆనందాన్ని పంచుకుని ఉత్సాహంగా పాల్గొన్నారు.పట్టణ మరియు మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో క్రికెట్ ప్రియులు పాల్గొని ఎండను కూడా లెక్క చేయకుండా .టోర్నమెంటులో విజేతలకు పార్టీ సీనియర్ నాయకులు బండ సాగర్ రెడ్డి మొదటి బహుమతి 10,116/-, రెండవ బహుమతి ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి 5,116/-లు , ట్రోఫీలను మాజి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, జెనిగ కనకయ్యల సహకారంతో అందజేశారు.కార్యక్రమంలో పట్టణ మండల నాయకులు , కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# 108 అంబులెన్స్ పునరుద్ధరించాలి

**మునగాల (ప్రభాతవార్త):**

108 అంబులెన్స్ సదుపాయాన్ని పునరుద్ధరించాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఉన్న 108 సదుపాయాన్ని ఇటీవల తీసేయడంతో ప్రమాద బారిన పడిన వారి ప్రాణాలు రక్షించడంలో జాప్యం జరుగుతుందనానన్నరు. మునగాల, నడిగూడెం మండల చెందిన ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన 108 అంబులెన్స్ సౌకర్యం లేకపోవడం బాధాకరమన్నారు. స్పందించిన కలెక్టర్ 108 అంబులెన్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని సామాజిక కార్యకర్త గంధం సైదులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రార్థించే పెదాలకన్నా సాయం చేసే చేతులు మిన్న

### అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రునికి ఆర్థిక సహాయం

**నార్కట్‌పల్లి, మే 31 (ప్రభాతవార్త)**


మండలంలోని చెర్వుగట్టు గ్రామానికి చెందిన మందుల రాములు భార్య జ్యోతి గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఉదన్న విషయం తెలుసుకున్న ఆయన పదవ తరగతి మిత్రుడు గ్రామ మాజి సర్పంచ్ మల్ల బాలకృష్ణ రాములు కటుంబానికి ఆర్థిక సహాయం చేయడానికి తన తోటి పూర్వ విద్యార్థులతో చర్చించి కొంత విరాళాన్ని సేకరించారు.తోటి విద్యార్థులందరూ ఆపన్నహస్తాన్ని అందించి మొత్తం 41 వేల రూపాయలు సేకరించి శుక్రవారం తమ మిత్రునికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తోటి విద్యార్థులకు ఎప్పుడు ఏ విధమైన సహాయం అందజేయడానికైనా ముందు ఒడి తన వంతు సహకారాన్ని కూడా అందిస్తానని ఆయన అన్నారు.తమ తోటి మిత్రునికి సహాయపడడానికి మిత్రులంతా ఏకమవడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.భవిష్యత్తులో కూడా ఒకరికి ఒకరు ఈ విధంగానే సహకరించుకుంటామని ఈ అవకాశాన్ని కల్పించిన బాలకృష్ణను తోటి మిత్రులు అభినందించారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

వార్త ఎఫెక్ట్...





వార్త

రైతును చిత్తు చేస్తున్న

నకిలీలు

- ఇష్టారాజ్యంగా వెలుస్తున్న దుకాణాలు
- పర్మిషన్లు కొన్ని దుకాణాలకే
- వ్యవసాయ సీజన్ వస్తున్న రైతులకు అవగాహన కరువు
- షాపులలో అధికారుల తనిఖీలు శూన్యం
- ఉన్నతాధికారులు ఆదేశాలు బేఖాతర్

చింతలపాలెం , ప్రభాతవార్త : ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప రైతుల బతుకులు మారడం లేదు. రైతు ప్రభుత్వం, రైతు సంక్షేమం ధ్యేయమని చెప్పుకొని అధికారం చేజిక్కిన ఏ ప్రభుత్వం అయినా నకిలీ విత్తనాలు నియంత్రించేలా చర్యలు చేపట్టడంలో, పంటలకు గిట్టుబాట ధర కల్పించడంలో రైతులకు మొండి చేయి చూపిస్తున్నారనే విషయంలో అతిశయోక్తి లేదు. వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతు ప్రకృతి ప్రకోపానికి బలవడం ఒక ఎత్తయితే, రైతే లక్ష్యంగా మోసాలకు పాల్పడే అక్రమార్కుల చర్యలతో రైతులు పీకల్లోతు కష్టనష్టాలలో కూరుకుపోతున్నారు. దుకాణాలలో రైతులకు విత్తనాలను అప్పుగా ఇవ్వడం వల్ల వారు అక్కడే తీసుకొని నకిలీల బారిన పడుతున్నారు.

2లో...

- నర్సరీ నిర్వాహకులు తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్ రాయాలి
- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు
- విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులు మోసపోవద్దు
- లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలి

**చింతలపాలెం మే 31 ప్రభాతవార్త :** ఈనెల 29న వార్త దినపత్రికలో ప్రచురితమైన రైతును చిత్తు చేస్తున్న నకిలీలు అనే కథనంపై అధికారులు స్పందించారు. ఎరువులు, విత్తనాల దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తూ డీలర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఉద్యానవన శాఖ అధికారి నాగయ్య అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో ఇంఛార్జ్ మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి మండలాలకు సంబంధించిన ఎరువులు, విత్తనాలు అమ్మే డీలర్లతో, నర్సరీ నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సరీ నిర్వాహకులు తప్పని సరిగా స్టాక్ రిజిస్టర్ రాయాలని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా బిల్ బుక్‌లు మెయిన్‌టెన్ చేయాలని అన్నారు. ప్రతి విత్తన డీలర్లు నిబంధనలు పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు విత్తన బిల్లులు ఇవ్వాలని, ప్రతిరోజు విత్తన కంపెనీ పేరు, తదితర వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. గడువు దాటిన విత్తనాలు అమ్మినా, షాపులో నిల్వ ఉంచినా సంబంధిత షాప్‌పై విత్తన యాక్ట్ ప్రకారం లైసెన్స్ రద్దుకు సిఫారస్ చేస్తామని హెచ్చరించారు. రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయడమే గాకుండా పంట ముగిసే సమయం వరకు భద్రపరుచుకోవాలని, గ్రామాల్లోకి వచ్చే అపరిచిత వ్యక్తుల వద్ద లూజు విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని కోరారు. సమావేశం అనంతరం ఎరువులు, విత్తనాలు, దుకాణాలను పోలీస్ సిబ్బంది, వ్యవసాయాధికారులు కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణి, చింతలపాలెం ఎస్ఐ సైదిరెడ్డి, మేళ్లచెరువు ఎస్ఐ పరమేష్, అగ్రికల్చర్ ఆఫీసర్ ఏడిఏ, మండల ఉద్యానవన శాఖ అధికారి అనిత, వ్యవసాయ విస్తరణ అధికారులు సంధ్య, రియాజ్, మేళ్లచెరువు, చింతలపాలెం మండలంలో గల మిర్చి నర్సరీ డీలర్లు, విత్తన డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం





**భువనగిరి రూరల్ మే 31 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన భువనగిరి పట్టణంలోని నల్లగొండ రోడ్డు మున్సిపల్ ఆఫీసు ఎదుట చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... భువనగిరి పట్టణం ఖాజీ మహల్లాకుచెందిన పొత్తంశెట్టి వీరస్వామి (39) తన బైక్ పై పెట్రోల్ నిమిత్తం బంకుకు వెళుతున్న క్రమంలో నల్లగొండ వైపు వెళుతున్న లారీ అతివేగంతో ఢీ కొట్టింది. దీంతో బాధితుడు పోత్తం శెట్టి వీరస్వామి ముందు, వెనక టైర్ల మధ్య ఇరుక్కుపోయి అక్కడికక్కడే మరణించాడు. నుజ్జు నుజ్జు కావడంతో శరీర భాగాలు ఒక్కటి కూడా దొరకలేని పరిస్థితి ఏర్పడింది. బాధితుడు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. స్థానికులు టైర్ల మధ్య ఇరుక్కుపోయిన శరీర భాగాలను తీశారు. డ్రైవర్ ను దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు భువనగిరి పట్టణ ఇన్స్పెక్టర్ కె సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నల్లగొండ ఇన్చార్జి డీఎంహెచ్ఓగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

**నల్లగొండ అర్బన్, మే 31, ప్రభాతవార్త :**

నల్లగొండ ఇన్చార్జి డీఎంహెచ్ఓగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీందర్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకూ నల్లగొండ డీఎంహెచ్ఓగా పని చేసిన డాక్టర్ అన్నిమళ్ల కొండల్‌రావు శుక్రవారం పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో జిల్లా టీబీ కంట్రోల్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్నా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిని ఇన్చార్జి డీఎంహెచ్ఓగా నియమించారు.

# చెరువు నీరు వృధా అవుతుందని రైతుల వ్యధ





..తూములు తీసిన నీటిని కిందకు వదులుతున్న వైనం

...అడుగంటుతున్న చెరువు నీరు, తగ్గనున్న భూగర్భ జలాలు

...ఆధోళనలో అన్నదాతలు, అడ్రస్‌లేని అధికారులు

...నీటిని వృధా చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు

***చింతపల్లి,31మే,ప్రభాతవార్త :***

నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలోని చిన్న చెరువు తూము పగులగొట్టి కొందరు నీటిని కిందకు వదిలేస్తున్నారని అన్నదాతలు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం చెరువుకు గండ్లు కొట్టి ఇష్టారాజ్యంగా నీటిని వృధా చేస్తున్నా సంబందిత అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని వాపోతున్నారు. చెరువులపై అధికారుల పర్యవేక్షణ కొరవడంటంతో నీరు పక్కదారి పట్టి చెరువు ఖాళీ అవడంతో భూగర్భ జలాలు అడుగంటి రాబోయే రోజుల్లో సాగుకు ఇబ్బందులు పడాల్సి ఉంటుందని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా నీటి వృధా విషయం తమ దృష్టికి సమాచారం వచ్చిందని చెబుతున్న అధికారులు చర్యలు తీసుకోవడంలో మీన మేషాలు లెక్కిస్తున్నారని ఆరోపిస్తున్నారు. చెరువులో నీరు ఉంటేనే మనుషులకు ,పశుపక్ష్యాదుల గొంతు తడుస్తుందని, భూగర్భ జలాలు పెరుగుతాయని, అలాంటి చెరువుల పరిస్థితి దయనీయంగా మారి తాగు ,సాగునీటికి ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని అంటున్నారు. చెరువులో నీరంతా తూము ద్వారా బయటు తరలిపోతున్నట్లు రైతులు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు గురువారం సమాచారం అందించడంతో మేలుకున్న అధికారులు చెరువు వద్దకు వెళ్లి తూమను పూడ్చివేశారు ఎవరైనా మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారి శీనునాయక్ హెచ్చరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చెరువు కింద ఆయకట్టు ఉండటంతో వానాకాలం ,యాసంగి పంటలు పండిస్తున్నారని, దీంతోపాటు బావులు, బోర్లలో భూగర్భ జలాలు పెరగడానికి చెరువు నీరు దోహదపడుతుందని, సకాంలంలో వర్షాలు రాకపోతే పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. నీటిని వృధాగా వదిలేసినవారు ,వారికి సహకరించిన మరికొందరిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నకిలి విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**చింతపల్లి, 31మే, ప్రభాతవార్త :**



చింతపల్లి మండల పరిధిలో పకే మల్లేపల్లి, కిష్టరాయనపల్లి ,మల్లారెడ్డి, పల్లి, హరిజనాపురం, సాయిరెడ్డి గూడెం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారిణి అదేశాలమేరకు వ్యవసాయ విస్తరణ అధికారులు పత్తి విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడుతూ పత్తి పంటలో యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడులు (నీటి వసతి, విత్తే పద్ధతి, ఎరువుల యాజమాన్యం) ఆధారపడి ఉంటాయని, పత్తిలో హైబ్రీడ్ రకాలన్ని ఒకే తరహా దిగుబడులు ఇస్తాయని తెలిపారు. వర్షాధారంగా పంటను సాగు చేసే రైతులు మధ్యస్థకాయలను ఎంపిక చేసుకోవాలని, నీటి వసతి ఉన్నచోట, నల్లభూముల్లో పెద్ద కాయలు వచ్చే హైబ్రీడ్ రకాలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. ఎవరు కూడా ఒకే రకమైన విత్తనాల కొరకు పోటీ పడాల్సిన అవసరం లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మధు, అరుణ, మాధురి, మౌనిక ,రైతులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో ముగ్గురు తహశీల్దార్లు

**నల్లగొండ అర్బన్, మే 31, ప్రభాతవార్త :** నల్లగొండ జిల్లాలో జిఓ నెంబర్ 58, 59లో అక్రమంగా భూములు రిజిస్ట్రేషన్ చేసిన విషయంలో పలువురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న మాట వాస్తవమేనని జిల్లా ఎస్పీ చందనాదీప్తి తెలిపారు. నిడమనూరుతో పాటు పలు చోట్ల జీఓలను అడ్డంపెట్టుకుని అక్రమంగా భూములను రిజిస్ట్రేషన్ రావడంతో ముగ్గురు తహశీల్దార్లు, ఒక వీఆర్ఓ, ఒక వీఆర్ఏ, మరో ప్రైవేటు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని, ముగ్గురు తహశీల్దార్లను విచారిస్తున్నామన్నారు. అందులో ఇద్దరు ప్రస్తుం విధులలో ఉన్నవారు కాగా మరొకరు రిటైర్డ్ అయ్యారని, విచారణ పూర్తయ్యే వరకూ ప్రజలు సహకరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు జరిగితే తమకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని, విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలి



మిర్యాలగూడ, మే 31 ప్రభాతవార్త

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని ఎంసిపిఐయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మలు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో జిల్లా సహాయకార్యదర్శి పోతుగంటి కాశీ అధ్యక్షతనజరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా బిసి జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్‌అమలుతోనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్నారు. దేశం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలకులు అధిపత్యపెట్టుబడిదారీ పార్టీలు ఎన్నికలను లాభసాటి వ్యాపారంగా మార్చాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిసి జనాభాఎక్కువగా ఉన్న బిసి జనగణన చేయాలంటే పాలకులు ముందడుగు వేయడం లేదన్నారు. బిసి కులాల ఓట్లు దండుకొని గద్దెనెక్కడానికి ఎన్నికల ముందు బిసి కులాలపై ప్రేమ చూపించి ఎన్నికల తర్వాత పట్టించుకోవడంలేదన్నారు. బిసి జనగణన చేయాలని బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు జూన్ 11న నల్లగొండలో జరిగేరౌండ్‌టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని బిసి సంఘాలను కోరారు. ఈ సమావేశంలో జ్యోతి, చంద్రకళకిరణ్, భరత్, మోహన్, అశీర్వాదం, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి సమన్వయంతో పనిచేద్దాం

## -ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి




మిర్యాలగూడ, మే 31 ప్రభాతవార్త

ప్రత్యేక అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మిర్యాలగూడ మండలాభివృద్ధికి కృషి చేయాలని మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తన అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అమె మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని,అధికారులు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషాగిరిశర్మ, డిఇ చిల్లంచర్ల అదినారాయణ, మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత, కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావు, ఎఇలు మౌనిక, ఉమా, విజయలక్ష్మి, ఎంపిటిసిలు అవుల రజితదేవేంద ్రెడ్డి, ఇజ్రాయిల్, వంకాయలపాటి రత్నకుమారిచలపతిరావు,కట్టెబోయిన వెంకటరవ ణవెంకన్నయాదవ్, ఇస్లావత్ సుజాతబాలునాయక్, అరుణ, ధర్మానాయక్, తలకొప్పుల సైదులు, ఎపిఓ కళావతి, మండల విద్యుత్ ఎఇ అమర్‌సింగ్‌నాయక్, వ్యవసాయాధికారిణి గుర్రం సరిత, సీనియర్‌అసిస్టెంట్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భోదిధర్మ అధ్వర్యంలో..అగ్ని హోత్ర హోమగుండం ప్రారంభం

## నిర్వాహకులు పండిట్ శ్రీనివాస్‌గురూజీ



మిర్యాలగూడ, మే 31 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీలో బోధిధర్మ అయుర్వేద వైద్యపీఠం కార్యాలయంలో నిత్య అగ్నిహోత్రాన్ని సంస్థ నిర్వాహకులు పండిట్ శ్రీనివాస్‌గురూజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పూర్వకాలంలో గ్రామాలు విషతుల్యాలతో నిండి గ్రామ ప్రజలందరూ జబ్బుభారినపడేవారని, అప్పట్లో వైద్యులు గ్రామ మధ్యలో అగ్నిహోత్ర హోమగుండం ఏర్పాటు చేసి మూలికలు ఇచ్చి అ గ్రామాన్ని శుభ్రపరిచి ప్రజలు సంపూర్ణ అరోగ్యవంతులుగా తీర్చిదిద్దేవరన్నారు. పట్టణంలో దుమ్ము దూళితో ప్రజలు అనారోగ్యపాలవుతున్నారని, ఈ తరుణంలో 108 అవు పిడకలతో పాటు ఒక కిలో అవునెయ్యితో నిత్య అగ్నిహోత్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. లోక కళ్యాణ యజ్ఞాన్ని ప్రతి ఒక్కరూ అశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు చేగొండి మురళీయాదవ్, మాధవిశ్రీజ, రాము, లింగా, విజయ్, మనోజ్,వాణి, రవి, జయ, కోటేశ్వరి, ప్రే మ లతపాల్గొన్నారు.

# చెరువులను సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలి

## ఎంపిపి గూడెపు శ్రీనివాస్

హుజూర్‌నగర్‌రూరల్ మే 31 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలంలో ఉన్న అన్ని చెరువులను సర్వే చేసి చెరువు హద్దులను ఏర్పాటు చేయడం ద్వారా చెరువుల కబ్జాను నిలువరించాలని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. శు క్రవారం హుజూర్‌నగర్ మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో చాలా చెరువులు నీరులేక ఎండిపోవడంతో కొంత మంది చెరువు భూములను ఆక్రమించుకోవడం జరుగుతుందని సంబందిత అధికారులు ఈ విషయంలో స్పందించి చెరువు భూములను ఆ క్రమణలు కాకుండా అడ్డుకోవాలని అన్నారు. మండలంలో బూరుగడ్డ, వేపలసింగారం, లక్కారం, లింగగిరి చెరువులు కబ్జా అవుతున్నట్లు రైతులు ఫిర్యాదులు చేస్తున్నట్లుఆయన తెలిపారు. చెరువుల కింద వందలాది ఎకరాలు సేద్యం అవుతున్నాయని చెరువులు కబ్జా అయితే చెరువు కింద భూములు నీళ్ల లేక ఎండిపోతాయని అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలలు పుస్తకాలు, బెల్ట్‌లు, టై ల పేరిట అక్రమంగా వసూలు చేయడాన్ని నిరోధించాలన్నారు. గ్రామాల్లో నీటి ఎద్దడికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శులను కోరారు. వ్యవసాయ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు ఎరువులు, విత్తనాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, ఎంపిడివో లావణ్య, ఏవో స్వర్ణ, ఎంఈవో భూక్య సైదానాయక్, మండల వైద్యాధికారి పుష్ప, ఇరిగేషన్ ఏఈతుమ్మల శ్రీనివాస్, మిషన్ భగీరథ ఏఈ శ్యామల, పశువైద్యాధికారి శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ వార్త

## సివిల్ సప్లయ్ గోదాముల తనిఖీ

మిర్యాలగూడ, మే 31 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీనగర్‌కాలనీలో ఉన్న సివిల్ సప్లయ్ గోదాములను శుక్రవారం మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు తనిఖీ చేశారు. అనంతరం గోదాముల్లో స్టాక్ నిల్వలను, రేషన్‌షాపులకు తరలించినబియ్యం నిల్వలను అయన పరిశీలించారు. అయన వెంట అర్ఐ సత్యనారాయణలున్నారు.

## పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సందీప్‌కు ఘనంగా వీడ్కోలు

హుజూర్‌నగర్‌టౌన్ మే 31 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ సబ్ పోస్టాఫీస్‌లో మూడున్నర సంవత్సరాలుగా పోస్టల్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసి నిర్మల్ సబ్ డివిజన్‌కు బదిలీపై వెళుతున్న జి.సందీప్‌కు సబ్ డివిజన్‌పోస్టల్ ఉద్యోగులు శుక్రవారం సబ్ పోస్టాఫీస్‌లో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించి సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట పోస్టల్ సూపరిండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో బదిలీ అనేది సహజమన్నారు. ఇన్‌స్పెక్టర్ సందీప్ డివిజన్‌లోని ప్రతి పోస్టాఫీస్‌లో వర్క్ పెంచేందుకు కృషి చేసి పోస్టల్ శాఖకు వన్నె తెచ్చారన్నారు. ప్రతి ఉద్యోగి పోస్టాఫీస్‌లో బాధ్యతగా పని చేస్తూ శాఖకు ఆదాయం, గుర్తింపు తెచ్చే విదంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని సబ్ పోస్ట్‌మాస్టర్లు ఖాజావలి, రామిరెడ్డి, చందులాల్, నాగరాజు, రాజశేఖర్, కోటయ్య, గ్రామీణ తపాలా సిబ్బంది,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా గోమాతకు పూజా కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్ మే 31 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం గోమాతకు గోపూ జ కార్యక్రమ ం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీగోదా వేణుగోపాల భజన మండలి వారిచే అంగరంగ వైభవంగా భజన కార్యక్రమం చేశారు. గోపూజకుసహకరించిన గుమ్మిత గోవిందరెడ్డి, కీసరి దేవేంద్రాచారి, రంగరామానుజన్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార ్య క్రమంలో ఆలయ ఇంఛార్జ్ కార్యనిర్వహణ అధికారి వెంకట చలపతి, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, యరగాని గోపాలం, సైదులు, ఆలయ సి బ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# హోటల్స్ యజమానులకు జరిమానా విధించిన మున్సిపల్ అధికారులు





**కార్పొరేషన్, మే 31, ప్రభాతవార్త:** నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న హోటల్స్ నుంచి వ్యర్థాలు వల్ల కాలువలు పూడుకుపోవటం వల్ల అసిస్టెంట్ కమీషనర్, మున్సిపల్ అధికారులతో కలిసి రెండు హోటల్స్ కి కింగ్స్ దర్బార్, రెస్ట్ ఇన్ హోటల్స్ కి శుక్రవారం జరిమానా విధించడం జరిగింది. హోటల్స్ రెస్టారెంట్ యజమానులు ఎవరైనా కాలువలో ఫుడ్ వేస్ట్ వేసినచో వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని, ఏ హోటల్స్ లో గాని రెస్టారెంట్స్ లో గాని ఆహారం మిగిలితే అది మున్సిపల్ సిబ్బంది స్వీకరించడానికి వచ్చినప్పుడు వాళ్లకి ఇవ్వాలి తప్ప కాలువల్లో వేసి కాలువలు పూడుకపోయేలా చేయెద్దని అలా చేయటం వల్ల కాలువలు పూడుకుపోయి అందులో నీరు ఆగి ఆ నీటి వల్ల వివిధ రకాలైన జబ్బులు వచ్చే ఆస్కారం ఉన్నందున ఎవరు అలా చేయొద్దని మున్సిపల్ కమీషనర్ చెప్పటం జరిగింది. ఇక నుంచి ప్రతి రెస్టారెంట్ ప్రతి హోటల్స్ ని ఫుడ్ వేస్ట్ ఎక్కడ ఇస్తున్నారు అనేది శానిటరీ ఇన్స్పెక్టర్ పరిశీలిస్తూ ఎవరైనా కాలువల్లో వేస్తే వారిపై జరిమానా విధించాలని శానిటరీ ఇన్స్పెక్టర్స్ ని ఆదేశించడం జరిగింది.

# పొగాకు వద్దు ఆరోగ్యమే ముద్దు



## పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ సభ్యులు సిగరేట్ బొమ్మ దగ్గం

**కార్పొరేషన్, మే 31, ప్రభాతవార్త:** పొగాకు వద్దు ఆరోగ్యమే ముద్దంటు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ సభ్యులు శుక్రవారం స్థానిక ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సొలనేని కుటుంబానికి చెందిన ఒక చిన్న మొక్క ద్వారా తయారీ వల్ల పొగ విడుదల అవుతున్నందు వల్ల దీనికి పొగాకు అనే పేరు వచ్చింది. దీని ఆకుల నుండి సిగరేట్లు, చుట్టలు తయారు చేస్తారని దీన్ని కొన్ని తరాలు తాంబులాల్లో కూడా ఉపయోగిస్తున్నారని క్రీస్తు పూర్వం 1400ఏళ్ల నాడే పూర్వీకులు ఎంతగానో అభిమానించే వారని కానీ అది మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని గ్రహించలేదని ఇప్పుడు ఆ పొగాకు ప్రాణాంతకంగా తయారైందని పౌర సమాజం పొగాకును వ్యతిరేకిస్తుందని తెలియజేస్తూ ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు 8 అడుగుల బాహుబలి సిగరేట్ను తయారుచేసి పొగాకు ద్వారా ఉత్పత్తయ్యే పదార్థాలను వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తూ పెద్ద సంఖ్యలో వాకర్స్ సభ్యులు, క్రీడాకారులు, యూత్ కలిసి సిగరేట్ బొమ్మపై సంతకాలు చేసి పొగాకును వ్యతిరేకిస్తున్నట్లు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ పొగాకు వల్ల సుమారు 10లక్షల మంది కుటుంబాలు రోడ్డున పడ్డాయని ప్రభుత్వాలు వెంటనే ఉత్పత్తులు నిషేదించాలని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ ఆసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షత వహించిన రాకం శ్యామ్‌బాబు, సెక్రటరీ కొండమీది వెంకట్, సభ్యులు శొంఠి వెంకట్, కార్మిక నేత మందా వెంకటేశ్వర్లు, తాళ్లూరి వేణు, వెంకట్ బాబు, విజయకుమార్, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, శ్రీనివాస్, లక్ష్మణరావు, మల్లిఖార్జున్, అమీర్ అలీలు పాల్గొన్నారు.

# నేటి నుండి వాతావరణ హైఅలర్ట్

*- ఉదయం 10గంటల నుండి 3గంటల వరకు -జూన్ 4వతేది వరకు అప్రమత్తం*
*-సూర్యకాంతికి గురికాకుండా జాగ్రత్తలు-ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలు*




**రఘునాథపాలెం,మే 31, ప్రభాతవార్త:** రోహిణి కార్తెలో రోళ్లు పగులుతాయంటారు. పూర్వీకుల కాలం నుంచి మన తాత ముత్తాతలు పెద్దలు రోహిణి కార్తె వచ్చిందంటే ప్రాణాలు బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదిసేవారు. ప్రతిఏటా ఆనవాయితిగా మే చివరివారంలో రోహిణికార్తె జ్వరబడుతుంది. ఈ రోహిణి కార్తె వారం రోజుల పాటు మండుటెండలను తలపిస్తూ కనీసం ఇంట్లో నుంచి బయట కాలుమోపే పరిస్థితిని లేకుండా అతాలకుతలం చేస్తుంది. చిన్న పెద్దా తేడా లేకుండా వృద్దులు సైతం ఇండ్ల నుంచి బయటకు రావాలంటే జంకుతున్నారు. రోహిణి జ్వరబడి 4వరోజు కావస్తున్నా మరో నాలుగు రోజుల పాటు ఈ మండుటెండల తీవ్రత పెరిగే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు 45 నుండి 50డిగ్రిల సెల్సియస్ మద్య పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అద్యాయనం చేసింది. ఈ మేరకు నేటి నుండి జూన్ 4వరకు హై అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3.00గంటల వరకు ఇండ్ల నుంచి ఎవరు బయటకు వెళ్లకూడదు. దీనికి కారణం పెరుగుతున్న ఎండల వల్ల ఆకస్మాత్తుగా ఆస్వస్థతకు గురైనా ఊపిరి ఆడకపోయినా సమీపంలోని వైద్యుని సంప్రదించాల్సి ఉంటుంది. పలు సందర్భాల్లో ఇండ్లలో నివసించే ప్రజలు వెలుతురు లేకుండా మొబైల్ వాడకాన్ని సైతం తగ్గించకపోతే ఎండ వేడిమికి అట్టి మొబైల్ పేలిపోయే అవకాశం ఉంది. ఉపశమనం పొందడానికి పెరుగు, పాల విరుగుడు, చెక్క యాపిల్, జ్యూస్, శీతలపానియాలను అధిక మోతాదులో తీసుకున్న యెడల ఎండ వేడిమి నుండి కొంత మెరుగు పడుతుంది. మేఘాలు కారణంగా చాలా ప్రాంతాల్లో ఉక్కిరి బిక్కిరి చేసే వాతావరణం ఉన్నప్పటికి ప్రతి ఒక్కరు ఖచ్చితమైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. ఉదాహరణకు గ్రామాల్లో ఆరుబయట నిద్రించే ప్రజలు తేళ్లు పాముల నుండి జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. వీటి వల్ల చల్లని ప్రదేశాలను వెతుక్కుంటూ పార్కులు ఇండ్లలోకి ప్రవేశించి ప్రమాదబారీన పడవచ్చు. నీరు ద్రవాలు పుష్కలంగా తాగిన యెడల ఎండ నుండి కాపాడుకోవడానికి సులభతరం అవుతుంది. ఇండ్లలో గ్యాస్ సీలిండర్లు సూర్యరశ్మి గురికాకుండా విద్యుత్ మీటర్ల మీద అధిక లోడు పడకుండా రద్దీగా ఉండే ప్రదేశాల్లో వేడి సమయాల్లో ఎయిర్ కండీషన్లు ఉపయోగిస్తే ఉపయోగకరంగా ఉంటుంది. వాహనదారులు గ్యాస్ కంటెంట్ లైటర్లు కార్బొనేటేడ్ పానియాలు సాధారణ పర్ఫ్యూమ్ ఉపకరణ బ్యాటరీలు, వాహనాల కిటీకిలకు కొద్దిగా తెరిచి ఉంచిన యెడల వెంటిలేషన్ స్పష్టంగా కనిపిస్తోంది. నాలుగు చక్ర వాహనాలను వాహనాల ట్యాంకుల్లో ఇందనాన్ని పూర్తిగా నింపవద్దని ఉదయం కారులో ప్రయాణించడం మానుకోవడంతో పాటు ముఖ్యమైన ప్రదేశాల్లో వెళ్లినప్పుడు ప్రయాణ సందర్భాల్లో కార్లు టైర్లను సైతం ఓవర్‌పిల్ చేయవద్దని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. రాబోయే నాలుగు రోజుల్లో క్రమక్రమంగా ఉష్ణోగ్రత వాతావరణ శాఖ ప్రకటించిన ప్రభుత్వ నిబంధనల కన్నా అధికంగా ఉండే అవకాశం ఉంది. సహజంగా ఉష్ణోగ్రతలు పెరిగిన సందర్భాల్లో వాతావరణ పరిశోధన శాఖ ఆదేశాల ప్రకారం రోడ్ల మీద ట్యాంకర్లతో నీళ్ల చల్లి ఎండ వేడిమి నుంచి కాపాడాల్సి ఉంది.

## నేడు హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ

**అశ్వారావుపేట రూరల్, మే 31 ప్రభాతవార్త:** హనుమత్ జయంతి పురస్కరించుకొని నేడు మండల కేంద్రం అశ్వారావుపేటలో హనుమాన సేన అశ్వారావుపేట వారి ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. ఇందుకు గాను స్థానిక అభయాంజనేయ స్వామి దేవాలయం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 10గంటలకు బైక్ ర్యాలీ ప్రారంభం అవుతుందని కావున హిందు బంధువులు, యువతీ యువకులు, హనుమాన్ భక్తులు పాల్గొని హనుమాన్ శొభాయాత్రను జయప్రదం చేయాలని కోరారు.

# కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకంపై విక్షత చూపిస్తుంది



**ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త31:** కేంద్రాన్ని పాలిస్తున్న బిజేపి ప్రభుత్వం పేదల కోసం తీసుకోని వచ్చిన ఉపాధిహామీ పథకం పై వివక్షత చూపిస్తు ఈ పథకానికి అవసరమైన నిధులనుకేటాయించకుండ ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని సీపీఎం అనుబంధ వ్యవసాయా కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఆలేటి కిరణ్ ఆరోపించారు. శుక్రవారంఉపాధిహామీ పనులు జరిగే ప్రాంతాన్ని సందర్శించిన అయన ఉపాధీ కూలీలు ఎదురుకుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూలీలకు రోజువారి కూలీ రూ. 600 ఇవ్వాలని, పనిప్రాంతంలో కూలీకు సౌకర్యలు కలిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, రాందాస్, శ్రీదేవి, కుమారి, చిన్న, నిరోషా, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పరిశీలిన

**ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త31:**



ఇల్లందు సింగరేణి ఏరియా పరిధిలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక ఏర్పాట్లను జీఎం ఆనంద్ పరిశీలించారు. ఈ సందర్భంగవేడుకల ప్రాంతంలో ఏర్పాటు చేసే స్టాల్స్ వివరాలను అడిగి తెలసుకున్నారు. పార్కింగ్ సంస్థల, సాంస్కృక కార్యక్రమాలు నిర్వహించే స్టేజ్ తదితర వివరాలనునిర్వహకులను అడిగితెలసుకున్నారు. వీక్షకులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అయన వెంట అదికారులు మోహన్‌రావు, రవి, సాయిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు

# కోడలిపై అత్త ఫిర్యాదు

**ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త31:** కోడలు తనను చిత్రహింసలకు గురిచేస్తు ఇంట్లో ఉన్న విలువైన వస్తు సామాగ్రిని ధ్వంసం చేసిందని అత్త ఈసం భద్రమ్మ తన పెద్ద కోడలు ఈసం స్వరూపపై శుక్ర వారం ఫిర్యాదు చేసింది. తన పెద్ద కోడకు ఈసం వెంకటే శ్వర్లు మృతి చెందిన తరువాత ఇంట్లో నుంచి వెళ్ళిపోయి మరోకరిని వివాహంచేసుకుందన్నారు. అప్పుడు ఇంట్లో నుంచి వెళ్ళిపోయి ఏడు సంవత్సరాల తరువాత తిరిగి వచ్చి ఇప్పుడు తనను తీవ్ర పదజాలంతో దూషిస్తు తనపైదాడికి యత్నించిందన్నారు. విషయమై తనకు రక్షణ కలిపించాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి

**కారేపల్లి, మే 31,, ప్రభాతవార్త :** మండలం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. మండల కాంగ్రెస్ నాయకులు ఎంఎల్ఏ ను శుక్రవరాం కొత్తగూడెం లోని ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఆర్ ఎంపీ డాక్టర్ చెవుల చందు ఎంఎల్ ఏ కు శాలవా కప్పి సన్మానించారు.

# విత్తనాలు,ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు

### వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పర్యవేక్షణ చేయాలివిత్తన దుకాణాల ఆకస్మిక తనిఖీ అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక



మోతె,31మే,ప్రభాతవార్త : మండలంలో విత్తనాలు,ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఫెర్టిలైజర్ దుకాణదారులను హెచ్చరించారు.శుక్రవారం మండల పరిధిలోని రాఘవాపురం ఎక్స్ రోడ్డు వద్ద గల శ్రీరామ ఫెర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాలలో నాణ్యమైన ఎరువులు,విత్తనాల విక్రయాలు జరగాలని ,నకిలీలు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులు ,విత్తనాలకు రసీదులు తప్పక ఇవ్వాలన్నారు.అదేవిదంగా సూచిక బోర్డులో నిల్వ వివరాలు ఉంచాలని తెలిపారు.రైతులకు ఎరువులు,విత్తనాల కొనుగోళ్లలో ఎక్కడకూడా ఇబ్బందులు కలగకుండా చూడాలని వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. ఇప్పటికే నకిలీ ఎరువులు,విత్తనాలపై గట్టి నిఘా ఉంచామని,దళారుల వద్ద రైతులు మోసపోకుండా వ్యవసాయ అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం తుమ్మలపల్లి,మోతె మండల కేంద్రంలో గల పాఠశాలలో అమ్మ ఆదర్శ పనులను పరిశీలించి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు.అమ్మ ఆదర్శ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.వ్యవసాయ అధికారులు అను నిత్యం రైతులకు సూచనలు ఇస్తూ నాణ్యమైన విత్తనాలు రైతులకు చేరేవిదంగా చూడాల న్నారు.అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఈవో అశోక్ ,ఇన్చార్జ్ ఎంపిడివో హరిసింగ్, ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి, ఏఓ అరుణ,ఆర్ఐ అజయ్,పంచాయతీ కార్యదర్శులు సతీష్‌రెడ్డి, దేవేందర్‌గౌడ్,కవిత ,ఏఈఒలు,తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



పెన్‌పహాడ్,31మే,ప్రభాతవార్త : జూన్ 3నుండి 19 వరకు నిర్వహించే బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల విద్యాధికారి నకిరేకంటి రవి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఆయన అధ్యక్షతన వివిద శాఖ అధికారులతో మండల స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈవో రవి మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో కమిటీలను ఏర్పాటు చేసుకుని జూన్ 3నుండి 19 వరకు రోజువారిగా బడిబాట కార్యక్రమం ఉదయం 8 గంటలనుండి 11 గంటల వరకు గడపగడకు తిరిగి బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని,జీరో నుండి 14 సంవత్సరాల వయసు విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించడానికి స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని అన్ని పాఠశాలల ప్రధానోపాద్యాయులకు తెలిపారు.5 సంవత్సరాలు పై బడిన పిల్లలను ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతిలో చేర్పించాలని,ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలకు పంపే విదంగా చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను తెలియజేసి విద్యార్థుల సంఖ్య పెంచేలా గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు,బాలల హక్కుల పరిరక్షణ సభ్యుల సహకారం తీసుకుని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని తెలిపారు.అదేవిదంగా అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపడుతున్న పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ,తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అన్ని పాఠశాలల్లో విధిగా ఘనంగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ బానాల శ్రీనివాస్, ఏపిఎం అజయ్,కృష్ణ సందీప్, ఏఈపిఆర్ కిరణ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనీఫా, బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ అంజయ్య, వివిద పాఠశాలల ప్రధానోపాద్యాయులు, చైర్మన్‌లు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష మల్లె పుష్పార్చన



ప్రభాతవార్త, సూర్యాపేట: సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం వైభవంగా హనుమాన్ జయంతి త్రయానిక ఉత్సవాలు ప్రారంభం భాగంగా శుక్రవారం ఆలయ అర్చకులు దరూరి వెంకట రాఘవా చార్యులు ఆంజనేయ స్వామికి లక్ష మల్లె పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. మల్లెల అలంకరణలో స్వామి వారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ధర్మకర్త గవ్వ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ చారిత్రాత్మక దేవాలయాలు మన పిల్లలమర్రిలో ఉండటం మన గ్రామానికి ఎంతో విశేషమని అతి పురాతన శ్రీ అభయాంజనేయ ఆలయంలో ఘనంగా ఎటువంటి కార్యక్రమాలు లోక రక్షణార్థం జరపటం ఎంతో పుణ్యం అని పేర్కొన్నారు. లక్ష మల్లె పుష్పార్చన కార్యక్రమానికి దాతలు బ్రహ్మ దేవర సీతయ్య కళావతి దంపతులు సహకరించారని వారికి ఆ స్వామి వారి అనుగ్రహం ఉండాలని తెలియజేశారు. భక్తులు రమా నామ స్మరణ చేస్తూ స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దరూరి సింగారా చార్యులు, చింతాడ రామానుజ చార్యులు, ముడుంబై రఘువరన్ ఆచార్యులు, అబ్బూరి వినోద్ శ్యామల, షేక్ జానిమీయ, సికిర వీరేశం సరస్వతి, దేవరశెట్టి ముకుందం, మనసాని నాగేశ్వరరావు, మహిళ భక్తులు ముడుంబై సారిక, గవ్వ పద్మ, మెరెడ్డి సువర్ణ, దేవరశెట్టి అనసుర్య, మేరెడ్డి సునంద, మల్లీశ్వరి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల నుండి మట్టి తొలగించిన వ్యక్తిపై కేసు నమోదు

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలం నమిల గ్రామ పరిధిలోని ఊర చెరువు నుండి అక్రమంగా మట్టిని తొలగించిన వ్యక్తిపై కేసు నమోదుకు సిఫారసు చేసినట్లు ఐబీఏఈ విజయ్ తెలిపారు. శుక్రవారం నమిల చెరువు విస్తీర్ణం, ముంపు ప్రాంతాన్ని ఆయన సర్వే చేశారు. అంతకుముందు రోజు మట్టి తరలింపు ఫిర్యాదు రావడంతో ఈ విషయంపై విచారణ జరిపి సమీప రైతు మట్టి తరలించినట్లు నిర్ధారణ జరగడంతో కేసు నమోదుకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు.

# రైతు రేగు సిద్దులు పెరట్లో పోసిన మే పుష్పం



రాజాపేట ప్రభాతవార్త: మండల కేంద్రమైన రాజాపేటలోని రైతు రేగు సిద్ధులు పేరట్లో మే పుష్పం పూసింది. ఇంటి ఆవరణలో పెరట్లో వివిధ రకాల పూల మొక్కలు పెంచుతున్న రేగు సిద్ధులు అరుదైన మే పుష్పం వికసించే మొక్కను కూడా పెంచుతున్నాడు. దీంతో మే మాసంలో పూసే పువ్వులు చూసేందుకు గ్రామస్తులు వర్షాల ప్రాంతాల వారు అధిక సంఖ్యలో రైతు సిద్ధులు ఇంటికి వస్తుంటారు. మే పుష్పం ప్రాముఖ్యతను ఈ సందర్భంగా రేగు సిద్ధులు వివరించారు. పూల మొక్కలను పెంచుతున్న సిద్ధులను పలువురు అభినందించారు.

## సూర్యాపేట వార్త



# దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం



త్రిపురారం,31మే,ప్రభాతవార్త : స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సిబ్బందిగా పని చేస్తున్న ఈట పార్వతమ్మ గురువారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు.శుక్రవారం ఎంపివో కోడిరెక్క రాజేంద్రకుమార్ ఆమె మృత దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇంచార్జ్ ఎంపిడివో వాసంశెట్టి సత్యప్రభ ఆదేశాలమేరకు ప్రభుత్వ పరంగా దహన సంస్కారాల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు. అదేవిదంగా ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఈట పార్వతమ్మ ,శుక్రవారం మృతి చెందిన వలసాని దుర్గమ్మ మృత దేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి,చిలుముల శీను,నాయకులు అనుముల వెంకట్‌రెడ్డి, జానయ్య,పిబి రవి,తదితరులు ఉన్నారు.

# నాణ్యతతో కూడిన సామాగ్రిని ఉపయోగించాలి



తుర్కపల్లి ప్రభాతవార్త: అమ్మ ఆదర్శ పాఠశాలల పనులకు నాణ్యతతో కూడిన సామాగ్రిని ఉపయోగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మల్కాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల్లోని పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనుల పురోగతిని పరిశీలించి నాణ్యతతో కూడిన సామాగ్రిని ఉపయోగించాలని సూచించారు. మాదాపూర్ పాఠశాలను సందర్శించిన సమయంలో ప్రధానోపాధ్యాయుడు అందుబాటులో లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని పాఠశాలలో మరమత్తు పనులను పూర్తిగా డస్ట్ ఉపయోగించరాదని, ఇసుకను ఉపయోగించాలని ఆదేశించారు. మండల పరిధిలోని ఏకరూప దుస్తులు కుట్టే కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు అందించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏపీసీ పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను సకాలంలో పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, మండల విద్యాధికారి జంగిటి కృష్ణ, ఏఈ అమరేందర్ రెడ్డి, ఏపీఎం యాదగిరి, తుర్కపల్లి ఎమ్మార్సీ సిబ్బంది, సీఆర్పిలు పాల్గొన్నారు.

# పొగాకు పరిశ్రమ జోక్యం నుంచి పిల్లలను రక్షించాలి

ఆలేరు ప్రభ్లాతవార్త:

పొగాకు వాడడం వలన ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు వాటిల్లే ప్రమాదం ఉందని యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై.పాపారావు పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం ఇచ్చిన నినాదం పొగాకు పరిశ్రమ జోక్యం నుంచి పిల్లలను రక్షించడం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఆలేరులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏ అలవాటైనా అవి ఉపయోగించే వారికి మాత్రమే నష్టం చేస్తుందని, ఒక పొగ త్రాగడం మాత్రమే వారితో పాటు




పక్కవారికి కూడా హాని చేస్తుందన్నారు. యువతలో స్మోకింగ్ అనేది స్టైల్‌గా మారిందని, దీనికి కట్టడి చేయాల్సిన బాధ్యత ముందుగా కుటుంబ సభ్యులదే అన్నారు. పొగాకు అతిగా వాడడం వలన మతిస్థిమితం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. పొగాకు ఉత్పత్తుల ఉపయోగంతో హార్ట్ ఎటాక్, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి అన్నారు. దీంతో కాళ్ళ చేతులు పడిపోవడం మతిమరుపు రావడం జరుగుతుందన్నారు. నికోటిన్ గల సిగరెట్లు, లైట్ సిగరేట్లు, చుట్టలు, బీడీలు తక్కువ ప్రమాదం అని భావిస్తుంటారు కాఈన ఇద తప్పు అన్నారు. యువత జీవితంలో ఎంజాయ్ చేస్తున్నామనే భావనతో ప్రాణాంతక వ్యాధులు కొని తెచ్చు కోవద్దన్నారు. హోటల్స్, బా ర్స్, వైన్స్, పాన్ షాప్‌ల వద్ద బహిరంగ ధూమపానం చేస్తున్నట్లయితే ఆ షాపు యజమాని పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నాడు. యువత గట్టి నిర్ణయం తీసుకున్నట్లయితే పొగాకు ఉత్పత్తులు మానేయడం కష్టమేమి కాదని, అలాంటి నిర్ణయాలతో యువత భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. అసంక్రమిత వ్యాధులైన హృదయ సంబంధ వ్యాధులు, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాస కోశ వ్యాధులు, మధుమేహం, ఇతరములు 30 ఏళ్ళ, అంతకంటే ఎక్కువ వయసు ఎన్‌సీడీల మరణాలలో 14 శాతం పొగాకు కారణంగా ఉంటున్నాయి అన్నారు. ఆరోగ్య విద్యా కార్యక్రమాలు, ప్రచారాల ద్వారా పొగాకు వాడటం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాల గురించి సమాచారాన్ని ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం, హెచ్ఓ డాక్టర్ ఎల్.యశోద, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ వంశీ కృష్ణ, డెమో మధుసూదన్ రెడ్డి, డాక్టర్ నవీన్, సిహెచ్ఓలు రజియా, నగేష్, హెచ్ఈలు సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి, రాంబాబు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో జర్నలిస్టు పాత్ర గుర్తించాలి

## తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన జర్నలిస్టులను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ జర్నలిసట్ట యూనియన్ సభ్యులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు ఎండి.షానూర్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలను ప్రపంచ నలుమూలలకు తెలిసేలా చేసింది జర్నలిస్టు మాత్రమే అని పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వ్యాపారస్తులు, కవులు, కళాకారులు, రచయితలు, మహిళా సంఘాలు, ఇలా ఎన్నో సబ్బండ వర్గాలు చేసిన ఉద్యమాలను చూసి నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రనకటించిందని అన్నారు. దాని వెనుక ముమ్మాటికి జర్నలిస్టుల పాత్ర ఉందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని జర్నలిస్టు సంఘాలు ప్రత్యక్ష, పరోక్ష ఉద్యమాల్లో పాల్గొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి ప్రధాన కారకులైన జర్నలిస్ట్‌లని గత ప్రభుత్వం మర్చిపోయిందని, మరోసారి గుర్తు చేస్తూ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మర్చిపోవద్దని తెలిపారు. ఈ ప్రభుత్వమైనా జర్నలిస్టులను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నేడు రాజాపేటలో హనుమాన్ జయంతి వేడుకలు

## -అభిషేకాలు, హోమం, పల్లకి సేవలతో రోజంతా పూజలు

రాజాపేట ప్రభాతవార్త:

దాతల సహకరాంతో ఆలే ట్రస్ట్, సేవా అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శుక్రవారం వివరాలు చెబుతూ ఉదయం నుండి రాత్రి వరకు విశేష కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఆలయ ట్రస్ట్ శాశ్వత అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్త ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలు నిర్వహించినట్లు వివరించారు. ఉదయం 8 గంటలకు స్వస్తివాచనంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, అనంతరం దేవత ఆహ్వానం, అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత మాన్య సూక్త అభిషేకములు, అలంకారణ అష్టోత్తర శత నాగవల్లీ దళార్చనలు, వడమాల సమర్పణ, సమూహిక హనుమాన్ చాలీసా పారాయణములు, ఆవాహిత దేవతా హవనం, మాన్యసూక్త హవనం, రామ తారక హోమం బలి పూర్ణాహుతి, మంగళ నీరాజనం మంత్రపుష్పములు, మహా నైవద్యే నివేదనము, మహాదాశీర్వచనమ్, మధ్యాహ్నం మహా అన్నదాన ప్రపసాద వితరణ అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు పిల్లలకు హనుమాన్ చాలీసా పఠణం పోటీలు, ఆంజనేయ స్వామి వారి పల్లకి సేవ పిల్లలకు బహుమతి ప్రధానం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలతో ఉత్సవ సమాప్తి జరుగుతుందని తెలిపారు. ఆలయ ట్రస్ట్, అభివృద్ధి సేవా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం శాస్త్రయుక్తంగా, సాంప్రదాయ బద్ధంగా ఘనంగా జరగనున్నట్లు భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి ఆశీస్సులు పొందాలని విజ్ఞప్తి చేశారు. పూజలో పాల్గొనే పుణ్య దంపతులు ఉదయం 8 గంటల లోగా ఆలయానికి రావాలని ముందుగానే సమాచారం ఇవ్వాలని, సాంప్రదాయ దుస్తులతో పూజలో పాల్గొనేవారు రావాలన్నారు. ఈ సందర్భంగా ఆలయం ప్రత్యేక పూలమాలలు పచ్చని తోరణాలు విద్యుత్తు దీపాలతో అలంకరించారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.



# ఆవిర్భావ వేడుకల్లో కుల సంఘాలను, ప్రజా సంఘాలను గుర్తించాలి

## -బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్

రాజాపేట ప్రభాతవార్త:

తలెంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన కుల సంఘాలను, ప్రజా సంఘాలను గుర్తించి గౌరవించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ శుక్రవారం రాజాపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమ సమయంలో ప్రతి గ్రామంలో, పట్టణాల్లో కుల సంఘాలు, ప్రజా సంఘాలు, జాయింట్ ఆక్షన్ కమిటీలుగా ఏర్పడి కులవృత్తులను కూడా భాగస్వామ్యం చేసి రాష్ట్ర సాధన ఆవశ్యకతను ఇప్పి చెప్పడంలో ప్రధాన భూమిక వహించిన నేపథ్యంలో ఆయా సంఘాల ప్రతినిధులను గౌరవించి ఆ వర్గాల ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచడానికి ప్రభుత్వం కృషి చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.



## యాద్రాద్రి భువనగిరి




# విత్తనాల దుకాలను అకస్మికకతనిక చేసిన జిల్లా టాస్ఫోర్స్ బృందం

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ, బజ్జూరి విశ్వనాథం, మన గ్రోమోర్ విత్తనాల, ఎరువుల దుకాణాలలో జిల్లా అంతర్గత విత్తన తనిఖీ బృందం ఆకస్మికంగా తనిఖీలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తన తనిఖీ బృందం సభ్యులు యాదగిరిగుట్ట ఏడిఏ పద్మావతి, ఏఓలు దుర్గేశ్వరి, పద్మ, పోలీసు బృందం అధికారులు ఏఎస్ఐ జాఫర్, నిరంజన్ పీసీలు ఆలేరు ఏఓ దీప్తితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, విత్తనాల స్టాక్ రిజిష్టర్లను, విత్తన ప్యాకెట్లపై గల వివరాలను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విత్తనాలను తప్పకుండా ఎంఆర్‌పి ధర మేరకు మాత్రమే0 అమ్మాలని, అంతకు ఎక్కువగా అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా విత్తనాల ప్యాకెట్‌పై వివరాలను సరిచూసుకోవాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేశాక బిల్లు రశీదు తప్పకుండా తీసుకోవాలి. విత్తనాల ప్యాకెట్లను, బిల్లు రశీదులను పంటకాలం పూర్తయ్యేవరకూ జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. ఈ తనిఖీల్లో ఏఈఓ శివకుమార్, ఎరువుల దుకాణాల నిర్వాహకులు రాజేశ్వర్, రవి, అజయ్, నరేందర్ పాల్గొన్నారు.

# లైసెన్స్ కలిగిన డీలర్ల నుండే విత్తనాలు కొనుగోలు చేయాలి

వలిగొండ ప్రభాతవార్త:



లైసెన్స్ కలిగిన డీలర్ల నుండే విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులకు స్పెషల్ తనిఖీ టీమ్ ఏడీఏ వెంకటేశ్వర్ రావు సూచించారు. శుక్రవారం మండలంలోని విత్తన కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి మాట్లాడుతూ.. మండలంలోని ముద్దాపురంలోని వెంకటేశ్వర్ సీడ్స్, ఫెర్టిలైజర్‌ను, స్థానిక బాలాజీ ట్రెడర్స్, రైతు సేవా కేంద్రం ఫ్యూజర్ క్యాంప్ సెంటర్, ధనలక్ష్మి సెంటర్ ఫ్రైజెస్ నరేంద్ర ట్రెడర్స్, గణేష్ ట్రెడర్స్ లల్లో తనిఖీలు నిర్వహించి మాట్లాడుతూ.. రైతులకు సరిపడ పత్తివిత్తనాలు అన్ని రకాలు అందుబాటులో ఉన్నాయని, ప్రనతి కొనుగోలు కేంద్రాలలో విత్తన రకాల పట్టిక, ధరల పట్టిక తప్పక ఏర్పాటు చేయాలి, రైతులు రశీదు, విత్తన ప్యాకెట్‌ను భద్రపరుచుకోవాలని, తద్వారా పంట నష్టం జరిగితే నష్ట పరిహారం చెల్లించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీఓ అజనీ దేవి, అడ్డగూడూరు ఏవో అరుణ, మోత్కూర్ ఏవో స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# దిర్శించర్ల ఊర చెరువు సర్వే చేపట్టిన అధికారులు

**ఈనెల 17న వార్త దినపత్రికలో ప్రచురించిన వార్తకు స్పందన**



నేరేడుచర్ల మే 31 ప్రభాతవార్త

ఈనెల 17న వార్త దినపత్రికలో ఆక్రమణకు గురవుతున్న దిర్శించర్ల ఊర చెరువు ప్రచురితమైన వార్తకి స్పందించిన రెవిన్యూ, నీటిపారుదల అధికారులు శుక్రవారంసర్వే చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా చెరువుకు ఆనుకొని ఉన్న సాగు చేసుకుంటున్న రైతులు చెరువు శిఖం భూమిని ప్రతి ఏటా కొద్ది కొద్దిగా ఆక్రమించుకుంటున్నా సంబందిత అధికారులు పట్టించుకోలేదు. 52 సర్వే.నెంబర్‌లో దిర్శించర్ల ఊర చెరువు 111.26 ఎకరాల శిఖం ఉండాలి. కానీ ప్రస్తుతానికి 50 ఎకరాలు కూడా లేదని చెరువు ఆ క్రమణను అరికట్టాలని పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఎట్టకేలకు మట్టి పోసి ఆక్రమించుకుంటున్న పొలాలను సర్వే చేపట్టారు.



అసలు ఇది చెరువు శిఖమా లేదా పట్టా పాస్‌పుస్తకంలో నమోదై ఉందా అనే విషయాన్ని రికార్డులు పరిశీలించి పూర్తి నివేదికను సిద్ధం చేయడంతోపాటు చెరువు సరిహద్దులను గుర్తించి రాళ్లను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. చెరువు సరిహద్దు పొలాలరైతులు చెరువును ఆక్రమించుకున్నట్లు తేలితే వారిపై కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. సర్వే కార్యక్రమంలో నీటిపారుదలశాఖ డీఈ అమరేందర్‌రెడ్డి, ఏఈ సతీష్, ఆర్‌ఐ నర్సయ్య, సర్వేయర్ గాయత్రి, నీటిపారుదల శాఖ సిబ్బంది రాము, వినోద్, మోహినుద్దీన్, నాగేశ్వరరావు తదితరులున్నారు.

# జూన్ 3 నుండి 19 వరకు బడిబాట పట్ల శ్రద్ధ చూపాలి

మేళ్లచెరువు మే 31 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎంఈవో భూక్య సైదానాయక్ మాట్లాడుతూ జూన్ 3నుండి 19వ తేది వరకు బడిబాట కార్యక్రమాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ప్రతిరోజు ఉదయం 7గం.ల నుండి 11గం.ల వరకు టీచర్లు తమపరిధిలోని గ్రామాలు, శివారు గ్రామాల్లో ఈ కార్యక్రమం బాధ్యతగా నిర్వహించాలని, చదువుకు దూరంగా ఉంటున్న బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని దగ్గర్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళ సంఘాలు, ఎన్జీవోల సహకారం తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, జూన్ 1న స్కూల్ లెవల్‌లో హెడ్ మాస్టర్ల సమావేశం నిర్వహించా లని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న అన్ని సౌకర్యాలను విద్యార్థుల తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని, గ్రామ సభలు నిర్వహించాలని, ఇంటింటి ప్రచారం చేయాలని కోరారు. జూన్ 12వ తేదీన పాఠశాలల ప్రారంభం పండుగ వాతావరణంలో జరపాలని, 13న ఎఫ్ఎల్ఎస్ ప్రోగ్రామ్‌పై పోటీలు, 14న సామూహిక అక్షరాభ్యాసాలు, గ్రామ సభల నిర్వహణ, 15న ఇంక్లూజివ్ ఎడ్యుకేషనల్ డే, గర్ల్స్, చైల్డ్ డే నిర్వహణ, 18న మొక్కలు నాటే కార్యక్రమం, డిజిటల్ క్లాస్‌లపై అవగాహన, 19న స్పోర్ట్స్‌డే నిర్వహణ కార్యక్రమాలు శ్రద్ధగా జరపాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో అజ్గర్ అలీ, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీలు, ప్రజా ప్రతినిధులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం

నేరేడుచర్ల మే 31 ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ధూమపాన నిర్మూలనకు ధూమపాన నిరోధక ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, జోన్ చైర్మన్ యడవెల్లి సత్యనారాయణరెడ్డి, లయన్స్ క్లబ్అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ సమాజంలో చాలా మంది ధూమపానానికి బానిసలై ఊపిరితిత్తులు, క్యాన్సర్ అనేక వ్యాధులతో ప్రాణాలు కోల్పోతున్నారని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తూ ధూమపానానికి దూరంగా ఉండాలని కోరారు. సమాజంలో ధూమపానం, డ్రగ్స్, గంజాయి తదితరాల వాటికి బానిసైచాల మంది యువత అనారోగ్యానికి గురై మరణిస్తున్నారని, యువత



మేల్కొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, క్లబ్ సభ్యులు ఎస్‌కె.యూసుఫ్, చిత్రం విశ్వనాథ్, వీరారెడ్డి, యేసు తదితరులు పాల్గొన్నారు.

# రైతులంతా సబ్సిడీ జీలుగు విత్తనాలను ఉపయోగించుకోవాలి

మేళ్లచెరువు మే 31 ప్రభాతవార్త

స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం సబ్సిడీ జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రైతులంతా సబ్సిడీ జీలుగు విత్తనాలను ఉపయోగించుకోవాలని కోరారు. 30 కేజీల విత్తనాల బస్తా రూ.2,790లు, కాగా ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ రూ.1,674లు పోను రూ.1,116లు చెల్లించి 30 కేజీల జీలుగు విత్తనాల బస్తా పొందాలని కోరారు. రైతులు పట్టదార్ పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డుల జిరాక్స్‌లతో రావాలని అన్నారు. జీలుగు విత్తనాలు ఉన్న స్టాక్ అయిపోయిన వెంటనే మరల



తెప్పించగలమని కావలసిన రైతులంతా వెంటనే విత్తనాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, సహకార సంఘ సభ్యులు, రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమాన్ మాల ధారణ భక్తుల సామూహిక హోమం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం చల్లూరు కాల్వపల్లి గ్రామాల భక్తులు హనుమాన్ మాల ధారణ పూర్తి చేసి విరమణ సందర్భంగా శుక్రవారం అభిషేకం హోమం కార్యక్రమం పూర్తి చేసి ఇరుముడి కట్టుకున్నారు. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా మాల విరమణకు కొండగట్టుకు ప్రత్యేక వాహనంలో బయలుదేరారు. మాల ధారణ కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు, భక్తులు భజనతో యాత్రకు సాగనంపారు.



## హుజూర్ నగర్ వార్త

# ఎమ్మెల్సీ నర్సిరెడ్డి నేరేడుచర్లకు రాక

నేరేడుచర్ల మే 31 ప్రభాతవార్త

నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి జూన్ 1న నేరేడుచర్లకు రానున్నట్లు టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై.కృష్ణయ్య, బి.అక్కయ్యబాబులు శుక్రవారం తెలిపారు. స్థానిక టిఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఉదయం 11.30గం.లకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడం అనే అంశంపై ప్రసంగిస్తారని పేర్కొన్నారు.

# వైభవంగా సహస్రనామ అర్చనలు, పారాయణములు

మేళ్లచెరువు మే 31 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా అమ్మవారి సన్నిధిన శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, మహాలక్ష్మి దేవి అమ్మవారి సన్నిధిన సహస్రనామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవ నామ స్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో హనుమా జయంతి కార్యక్రమాల్లో భాగంగా సింధూరంతో వివిధ పుష్పాలతో అలంకరణ, హోమములు, హనుమా చాలీసా పారాయణములు, గోమాతకు పూజలు, అభిషేకములు, హారతులు, దైవ, నామస్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని రంగ భట్రాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



హుజూర్‌నగర్‌టౌన్ మే 31 ప్రభాతవార్త

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయాధికారి స్వర్ణ, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, ఎస్ఐ జి.ముత్తయ్యలు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తన డీలర్స్ అందరు అమ్మకాల రిజిస్టర్‌ను, రికార్డులను సరైన పద్ధతిలో ఉంచాలన్నారు. అన్ని ఎరువుల దుకాణాలలో ఎరువులు, విత్తనాలకు సంబంధించిన స్టాక్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యవసాయ శాఖ, రెవిన్యూ, పోలీస్ శాఖల సంయుక్తంగా టాస్క్‌ఫోర్స్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ టీం నిత్యం తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. లైసెన్స్ లేని, ప్యాకింగ్ లేని విత్తనాలు అమ్మితే విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకొని లైసెన్స్‌లు రద్దు చేయడం జరుగుతుందన్నారు. రైతులు విత్తనాల విషయంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

# ఫెర్టిలైజర్ షాపులలో తనిఖీలు

**తిరుమలగిరి, మే 31, ప్రభాతవార్త :**

తిరుమలగిరి మండలంలోని పలువురి విత్తనాల దుకాణాలలో వ్యవసాయ శాఖ మరియు పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు చేయడం జరిగినది. ఈ తనిఖీలో భాగంగా డీలర్లు తప్పనిసరిగా వచ్చే ప్రతి రైతుకు స్టాకు బోర్డు, ధరల పట్టిక కనపడేటట్లు ప్రదర్శించాలి అని తెలియజేశారు. డీలర్ అమ్మే ప్రతి సీడ్ కంపెనీ యొక్క ఇన్వాయిస్‌లను తనిఖీ సమయంలో చూపించాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని వారు తెలియజేయడం జరిగినది. రైతులు వ్యవసాయ శాఖ ద్వారా జారీ చేయబడిన లైసెన్స్ గల డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, వారు తెలిపారు. కొనుగోలు సమయంలో బిల్ తప్పనిసరిగా తీసుకోవాలని బిల్ పై డీలరు సంతకంతో పాటు రైతు సంతకం చేయాలని, వారన్నారు. బిల్‌ని జాగ్రత్తగా పంట కాలం పూర్తి అయ్యేంత వరకు భద్రపరచుకోవాలని తెలిపారు. రైతుల ఆశలను అదునుగా చేసుకొని గ్రామాలలో తిరుగుతూ ఎలాంటి లైసెన్స్ లేకుండా రైతులకు అమ్మాలని చూస్తూ వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ఇలాంటి వారి వద్ద విత్తనాలను కొని మోసపోవద్దని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. వెంకటేశ్వర్లు, తహశీల్దార్ సుధా, మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తి వార్త



తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలి

## -సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్

**మాడ్గులపల్లి ప్రభాతవార్త:**



ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మాడ్గులపల్లి మండలం ఇస్కబావిగూడెం గ్రామంలో సీపీఎం పార్టీ నూతన గ్రామశాఖ ఏర్పాటు సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం సీపీఎం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని శశిధర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు మరో 420 ఎన్నికల హామీలను ఇచ్చి ప్రజల ఆశీర్వాదంతో గద్దెనెక్కడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మాత్రమే అమలు చేసిందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానన్న ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయనిపరిస్థితి దాపురించిందన్నారు. పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చే పరిస్థితి కనబడటంలేదని, రైతు రుణమాఫీ ఏ విధంగా అమలు చేస్తారో ఇప్పటివరకు కార్యాచరణ రూపొందించలేదని మహిళలకు ప్రతినెల 2500 ఇస్తానని చెప్పి ఇంతవరకు ఎలాంటి కార్యాచరణ రూపొందించకపోవడం సిగ్గుచేటన్నారు. అమలకు సాధ్యం కాని ఎన్నో హామీలను ఎరచూపి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం లోక్‌సభ, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సాకుతో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చే పనిలో లేనట్లు కనబడుతున్నది. ఇదే పద్ధతి కొనసాగితే భవిష్యత్తులో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ కార్యాచరణ చేపట్టి ప్రజా పోరాటాలతో ప్రజలకు అండదండగా ఉండి ప్రభుత్వ మెడలు వంచి హామీల అమలుకు పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మొల్లాల కృష్ణారెడ్డి, సీపీఎం పార్టీ గ్రామ శాఖ మాజీ కార్యదర్శి మొల్లాల విద్యాసాగర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వల్లపుదాస్ ఏసోబు, తెనాల గోపాల్ రెడ్డి, రాచూరి సైదులు, బిక్షం రెడ్డి, వనమ్మ, సరిత సుధాకర్ రెడ్డి, పుట్ట పెద్దులు రాములు, వెంకట్ రెడ్డి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాటపై అవగాహన కార్యక్రమం

**తిరుమలగిరి, మే 31, ప్రభాతవార్త :**

తిరుమలగిరి మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు పంచాయతీ సెక్రెటరీలకు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్‌లకు బడిబాట కార్యక్రమంలో భాగంగా జూన్ 3 నుండి 19 వరకు రోజువారి కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు మండల అభివృద్ధి అధికారి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీడీవో బిలాజర్, తహశీల్దార్ సుధా, మండల విద్యాధికారి ఐ శాంతయ్య, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, ఎంపీ ఓ మారయ్య, ఏపీఎం సైదయయ్య, డి శ్రీనివాస్, జె అశోక్, గ్రామ పంచాయతీల కార్యదర్శులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

**ప్రభాతవార్త, సూర్యాపేట:**



మండలంలో ఎరువులు, విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక సూచించారు. శుక్రవారం మోతె మండలం రాఘవాపురం వద్ద గల శ్రీరామ ఫెర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాల్లో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రమాలు జరగాలిన నకిలీలు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, విత్తనాలకు రసీదులు తప్పక ఇవ్వాలని అలాగే సూచిక బోర్డ్‌లో నిల్వల వివరాలు ఉంచాలని తెలిపారు. రైతులు ఎరువులు, విత్తనాల కొనుగోళ్లలో ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా చూడాలని వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. ఇప్పటికే నకిలీ ఎరువులు, విత్తనాలపై గట్టి నిఘా ఉంచామని దళారుల వద్ద రైతులు మోసపోకుండా వ్యవసాయ అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. తదుపరి తుమ్మల పల్లి, మోతె మండల కేంద్రంలో గల పాఠశాలలో అమ్మ ఆదర్శ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి. ఈ.ఓ అశోక్, ఎమ్‌పిఓ హరిసింగ్, మోతె సబ్ ఇన్స్పెక్టర్ యాదవేంద్ర రెడ్డి, ఏ.ఓ అరుణ, ఆర్.ఐ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రావులపెంటలో శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి 14వ కళ్యాణ మహోత్సవం

## -జూన్ 5 నుండి 7 వరకు కోలాట పోటీలు

**వేములపల్లి ప్రభాతవార్త:**



వేములపల్లి మండలం రావుల పెంట గ్రామంలోని శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి 14వ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న జాతర సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రావుల పెంట గ్రామంలో కోలాట పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు జిన్నే నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అవిరేండ్ల వేణు శుక్రవారం తెలిపారు. జూన్ 5వ తేదీ నుండి ఏడో తారీఖు వరకు తిరుపతమ్మ గోపయ్య స్వామివారి 14వ కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 5న సుప్రభాత సేవ, ఆరవ తేదీన గణపతి పూజ గణపతి హోమం ఏడవ తేదీన బోనాలు సమర్పించి కళ్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కోలాట పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలవారు రూ.500 రుసుము చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. కోలాట పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 25వేల నూటపదహార్లు, రెండవ బహుమతిగా 20,116, మూడో బహుమతిగా 15,116, నాలుగవ బహుమతిగా 10,116, ఐదవ బహుమతిగా 7,116, ఆరో బహుమతిగా 5,116 బహుమతిగా ఇవ్వనట్లు తెలిపారు. ఇతర సమాచారం కోసం :9948423001, 9912461744, 7981517452, 7075884483 నెంబర్లను సంప్రదించగలరని కోరారు.

# గుడికి రంగు వేయించిన హనుమాన్ భక్తులు

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో హనుమాన్ గుడికి కలర్ వేయించి ప్రత్యేక పూజలు ఆకుల నర్సింలు చేశారు. శుక్రవారం రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో హనుమాన్ గుడికి కలర్ వేయించే హనుమాన్ మాల ధరించిన స్వాములతో ప్రత్యేకమైన పూజలు చేశారు. మాల వేసిన భక్తులు మాల విరమణ చేసేందుకు కొండగట్టుకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆకుల నర్సింలు, ఎడ్ల ఇంద్రారెడ్డి, చెదుదీపు కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

# విజ్ఞాన విహారయాత్రాలు విద్యార్థి విజ్ఞానానికి సోపానాలు

**మోత్కూర్ ప్రభాతవార్త:**

రెడ్ క్రాస్ సభ్యులు భాస్కరాచారి యాదలక్ష్మి దంపతుల మనవుడు బాణాల సాయి ప్రకాష్, నసీరుద్దీన్ బీటెక్ విద్యార్థులు విహారయాత్రలో భాగంగా జమ్మూ కాశ్మీర్, న్యూ ఢిల్లీ, లడక్, కార్గిల్ ప్రాంతాలను ద్విచక్ర వాహనంపై సందర్శించడానికి బయలుదేరుతున్న సందర్భంగా మోత్కూర్ యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్క్రాస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి జాతీయ జెండాను ఊపి వారి విహారయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ నరసింహ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు విహారయాత్రలతో తమ యొక్క విజ్ఞానాన్ని పెంపొందించుకుంటారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు ఎస్ఎన్ చారి, విశ్రాంతి ఉపాధ్యాయులు జయసుబ్రహ్మణ్యం శర్మ, ఉయ్యాల అంజయ్య, భాస్కరాచారి, యాదలక్ష్మి దంపతులు పాల్గొన్నారు.



# ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నట్లా...లేనట్టా..?

పరకాల-ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రజా ఆరోగ్య రక్షణను సీరియగా తీసుకుంది. అందులో భాగంగానే ఇటీవల కాలంలో ఆహార పదార్థాల తయారీ, విక్రయాల్లో నాణ్యత ప్రమాణాలను పాటించని సంస్థల, హోటల్ నిర్వాహకుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపడుతూ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న హోటల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంతో పాటు వారిపై చర్యలకు ఉపక్రమిస్తున్నారు. ఓవైపు రాష్ట్ర వ్యాప్తంగా హోటళ్ళపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు కొనసాగుతుంటే పట్టణంలో మాత్రం ఎలాంటి తనిఖీలు జరగడం లేదు. దీంతో అసలు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారా..లేరా.. అంటూ పలువురు చర్చించుకుంటున్నారు. డివిజన్ వ్యాప్తంగా వందల సంఖ్యలో హోటల్స్, చిరుతిండ్లకు సంబంధించిన అనేక రకాల స్టాల్స్ ఇబ్బడిముబ్బడిగా నడుస్తున్నాయి. అయితే వాటిల్లో చాలా ఆహార నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుండటమే కాకుండా సంబంధిత నిర్వాహకులు పాడైపోయిన కూరగాయలు, కుళ్లిన మాంసం, గడువు ముగిసిన ఆహార పదార్థాలతో వంటకాలను తయారు చేసి విక్రయిస్తూ ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారు. కుళ్లిన మాంసం, పాడైపోయిన ఆహార పదార్థాలతో వంటకాలను చేసి గతంలో పట్టుబడిన హోటల్స్ చాలానే ఉన్నాయి. మూడున్నర ఏళ్ల క్రితం జరిగిన తనిఖీలే తప్ప ఇటీవల ఎలాంటి తనిఖీలు జరగలేదు. ఇన్నాళ్లు స్తబ్దంగా ఉన్న అధికారులు కనీసం ప్రభుత్వ ఆదేశాలతోనైనా మేల్కొంటారనుకుంటే కనీసం వారి జాడే కానరావడం లేదు. హోటల్ నిర్వాహకులంతా నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ పరిశుభ్రమైన, రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నారా.. లేదా అధికారులకు సంబంధిత హోటల్ నిర్వాహకులకు ఏమైనా రహస్య ఒప్పందం ఉందా...అందువల్లనే తనిఖీలు జరగడం లేదా అనే ఆరోపణలు విన వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తును వీడి డివిజన్ వ్యాప్తంగా ఉన్న హోటల్‌లో ఆకస్మిక తనిఖీలు జరిపి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నడుస్తున్న హోటళ్ల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడమే కాకుండా వాటి గుర్తింపును రద్దు చేయాలని పలువురు కోరుతున్నారు.

# సేవా భావంతో సేవలను మననం చేసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

సీనియర్, జూనియర్ అనే వ్యత్యాసం లేకుండా కుటుంబ సభ్యులుగా అందరు కల్సి మెలిసి విధులు నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శుక్రవారం ఐడిఓసి సమావేశపు హాలులో వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా ప్రజారోగ్య నర్సింగ్ అధికారి వెంకటమ్మ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ వృత్తిగా కాకుండా సేవా భావంతో వెంకటమ్మ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని అన్నారు. 38 సంవత్సరాలు వైద్య శాఖలో సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించారని ఆమే సేవలు ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. సమయం లేని శాఖ ఆరోగ్య శాఖ అని, ఏ సమయంలో నైనా ప్రజలకు ఆరోగ్య సమస్య వస్తే తక్షణమే హాజరు కావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వాళ్ళకి ఆపన్నహస్తం వైద్య ఆరోగ్యశాఖని ఆయన పేర్కొన్నారు. కరోనా సమయంలో లాక్డౌన్ అమలులో ఉంటే ప్రజలు ఇళ్ళలో ఉంటే వైద్య సిబ్బంది మాత్రం సేవలు సేవలందించారని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్నందుకు అభినందించారు. వైద్య ఆరోగ్య శాఖలో గడిచిన కొన్ని సంవత్సరాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని అన్నారు. జిల్లా పారమీటర్లులో చివరి స్థాయి నుండి క్షేత్రస్థాయి సిబ్బంది అంకితభావ విధుల నిర్వహణ వల్ల మంచి స్థానానికి చేరిందని పేర్కొన్నారు. విధులు పట్ల నిబద్ధత అంకిత భావం ఉంటే ప్రజల ఆశీర్వాదం లభిస్తుందని, అది మన కుటుంబానికి ఎంతో పుణ్యం వస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని వెంకటమ్మ పదవీ విరమణ నాటికి కూడా పరిపూర్ణ ఆరోగ్యవంతురాలిగా ఉన్నారని తెలిపారు. భవిష్యత్తులో మీ సేవలు చాలా అవసరమని జిల్లా యంత్రాంగం తరుపున అభినందించారు. ఆమేకు రావాల్సిన అన్ని బెనిఫిట్స్ సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైధ్యాధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మధూసూదన్, గెజిటెడ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్యాముల్, వైస్ ప్రెసిడెంట్ అవినాష్, ప్రచార కార్యదర్శి శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేటలో మంచినీటి దందా

వాటర్ ప్లాంట్లను నిర్మించుకుంటున్నారు. పట్టణంలో సుమారు 35 నుంచి 40 ప్రైవేటు వాటర్ ప్లాంట్‌లు ఉన్నాయి. ఈ వాటర్ ప్లాంట్ల ద్వారా పట్టణంలో మంచినీటి దందా జోరుగా కొనసాగుతుంది. కొంత మంది వాటర్ ప్లాంట్ల యజమానులు క్యాన్లలో నీటిని నింపుకొని వాడవాడన తిరుగుతూ క్యాన్లను విక్రయిస్తుండగా మరికొంత మంది ప్లాంట్ల వద్దనే డబ్బులు తీసుకొని క్యాన్లు నింపిస్తుంటారు. ఒక్కో వాటర్ క్యాన్ 20 లీటర్లు ఉండగా ఒక్కో క్యాన్‌కు రూపాయలు పది నుంచి రూ.20వరకు తీసుకుంటున్నారు. కూల్ క్యాన్ల పేరుతో ఒక్కో క్యాన్‌కు రూపాయలు 30 నుంచి 50 వరకు దండుకుంటున్నారు. ఈ లెక్కన చూస్తే పట్టణంలో సుమారు 10 నుంచి 12వేల కుటుంబాలు ఉంటాయి. ఒక్కో కుటుంబంలో సుమారు 4 నుంచి ఆరుగురు సభ్యులు ఉండగా సుమారు రోజుకు ఒక క్యాన్ త్రాగడానికి అవసరం ఉంటుంది. ఈ లెక్కన రోజువారిగా మాములు వాటర్ క్యాన్లు కొనుగోలు చేయాలంటే పట్టణ ప్రజలకు రూపాయలు లక్షా20వేలు ఖర్చు అవుతుంది. సుమారు 40వేల పైగా జనాభ కలిగిన పట్టణానికి మున్సిపాలిటి నుంచి సరఫరా అయ్యే పాఖాల వాగు నీటితో పాటు, మిషన్‌భగీరథ పథకం ద్వారా మంచినీటి సరఫరా అవుతుంది. ఈ నీరంతా కలుషితంగా ఉండటంతో కేవలం స్నానానికి ఇతర అవసరాలకు మాత్రమే ఈ నీటిని వాడుతుంటారు తప్పా త్రాగడానికి ఏ మాత్రం ఉపయోగపడదు. అంతేకాకుండా నర్సంపేట చుట్టు పక్కల గ్రామాలకు చెందిన వారు నిత్యం సుమారు 10వేల మంది పట్టణానికి వచ్చిపోతుంటారు. వేసవికాలం అయినందున అధిక ఉష్ణోగ్రతలు ఉండటంతో వీరు వాటర్ బాటిల్లు కొనుగోలు చేస్తుంటారు. లీటర్ వాటర్ బాటిల్ 20 ఉండగా ఒక్కో వ్యక్తికి పట్టణానికి వస్తే సుమారు 50 వరకు మంచినీరు త్రాగడానికే ఖర్చు అవుతుంది. ఈ లెక్కన ప్రైవేటు కంపెనీలు సరఫరా చేసే వాటర్‌తో పట్టణంలో రోజుకు 5లక్షల వ్యాపారం కొన సాగుతుంది. వేసవికాలం వచ్చిందంటే పట్టణంలో ఎవరికి తెలియకుండానే మంచినీటి వ్యాపారం విపరీతంగా జరుగుతుంటుంది. పట్టణంలో 24 వార్డులు ఉండగా ఏ వార్డుకు పోయినా ప్రైవేటు వాటర్ ప్లాంట్లు దర్శనమిస్తుంటాయి. ఒక వాటర్ ప్లాంటు నిర్మించుకోవాలంటే ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. అంతేగాకుండా బోరు వాటర్‌ను బోరు నుంచి వచ్చే నీటిని శుద్ధి చేసి వాటర్ క్యాన్లు నింపాల్సి ఉంటుంది. కాని కొంత మంది వాటర్ ప్లాంట్ల యజమానులు వారి ఇళ్లలో ఉన్న బావుల నుంచి నీటిని శుద్ధి చేసి క్యాన్ల ద్వారా విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేటు వాటర్ ప్లాంట్ నిర్మించాలంటే ఐఎస్ఐ అనుమతి కూడా అవసరం ఉంటుంది. కానీ ఈవేమి లేకుండానే ఇష్టం వచ్చినట్లు ప్లాంటు నిర్మించి నీటి దోపిడి చేస్తున్నారు. కొంత మంది నీటిని శుద్ధి చేయకుండానే విక్రయిస్తున్నారు. ఎప్పటికప్పుడు మినరల్స్ మార్చడం డ్రమ్ములను శుద్ధి చేయాల్సి ఉంటుంది. ఇలాంటివి ఏమి చేయకుండానే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలను అరిస్తున్నారు. ఇదిలా ఉంటే పెద్ద పెద్ద ప్రైవేటు కంపెనీలు, అందమైన బాటిల్లను విక్రయిస్తున్నారు. ప్రైవేటు వాటర్ ప్లాంట్లతో పాటు నీటిని విక్రయించే వారిపట్ల స్థానిక అధికారులు పర్యవేక్షణ చేయాల్సి ఉండగా పట్టణంలో అలాంటిది ఏమి కనిపించడం లేదు. కిరాణం షాపులు, హోటల్లు, బ్రాందిషాపులు, రెస్టారెంట్లు, పాన్‌షాపులు ఇలా ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా నీటి అమ్మకాలు జరుగుతుంటే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. వైద్యాధికారులు, మేదావులు చెప్పిన విధంగా ప్రతి వ్యక్తికి కలుషితమైన నీరు వాడటం వల్లనే అనేక జబ్బులు వస్తున్నాయని అదేవిధంగా మినరల్ వాటర్ త్రాగడం వల్ల అనేక అనార్థాలు ఉన్నాయనే వాదనలు ఉన్నాయి. స్థానికంగా ఉండే పలుశాఖల అధికారులు తనిఖీలు నిర్వహించాల్సి ఉండగా ఎప్పుడు కూడా ఏ ఒక్క వాటర్ ప్లాంట్‌ను తనిఖీ చేసిన దాఖలాలు కనిపించలేదు. ఎవరికి వారు యమునా తీరే అన్న చందంగా వ్యవహరించడం వల్ల పట్టణ ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారు త్రాగే నీటికి డబ్బులు ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా స్థానిక అధికారులు ప్రైవేటు వాటర్ ప్లాంట్లపై పర్యవేక్షణ చేసి ప్రజలకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. నర్సంపేట ప్రాంతంలో వేసవికాలం వచ్చిందంటే సుమారు నాలుగు నెలల పాటు రోజుకు రూ.5 నుంచి 10లక్షల వరకు నీటి వ్యాపారం కొనసాగుతుందని చెప్పవచ్చు. ఇప్పటికైనా అధికారులు ప్రైవేటు వాటర్ ప్లాంట్లపై నిఘాపెట్టాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.



# నేడు హనుమాన్ జయంతి


పరకాల, ప్రభాతవార్త



వైశాఖ బహుళ దశమి పూర్వాభాద్ర నక్షత్రంలో జన్మించిన ఆంజనేయుడు శ్రీరాముడి భక్తుడు. శివ పురాణంలోని రుద్రసంహితలో చెప్పినట్లుగా శివాంశా సంభూతుడైన ఆంజనేయుడు విష్ణుస్వరూపుడైన శ్రీరాముడిని కొలుస్తూ బుద్ధి, పరాక్రమాలు గల వ్యక్తిగా రామా యణంలో దర్శనమిస్తాడు. భగవంతుని కంటే భక్తుడు గొప్పవాడనే సత్యాన్ని స్వామి నిరూపించాడు. అందుకే హనుమలేని రామాలయం, నంది లేని శివా లయం ఉండదు. హనుమను పూజిస్తే సకల దేవతలన పూజించినట్లేనని పరాశర సంహిత చెప్పింది. శనివారం పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా పరకాల పట్టణంలోని ఆంజనేయస్వామి ఆల యాలన్నీ ముస్తాబయ్యాయి. దీక్షా విరమణలు, ఇరుముడి బంధనం, ప్రత్యేక పూజలు, అభిషేకాలకు సిద్దం చేశారు. పట్టణంలోని ఆంజనేయస్వామి ఆల యాలు దీక్షాపరులు, భక్తుల రామ, హనుమ నామస్మరణల, అభిషేక పూజలు, భజనలతో మార్మోగనున్నాయి.

# నాణ్యమైన విద్య వనరులపై అవగాహన కలిగి ఉండాలి

ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :



సంస్థాగత లక్ష్యాలు, నాణ్యమైన విద్య, అభిలాష నీయమైన స్థాయిలో వనరుల వినియోగంపై అధ్యాపకులు శ్రద్ధ వహించాలని రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకులను నిర్వహిస్తున్న మూడువారాల ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో అధ్యాపకులకు "సిక్స్ సిగ్మా టూల్స్ అండ్ కాపబిలిటి మెచ్యూరిటీ మోడల్స్(సీఎంఎం) ఫర్ క్వాలిటీ ఆఫ్ సర్వీస్ ఇన్ ఇండస్ట్రీ అకాడెమియా" అనే అంశంపై ఆయన ప్రసంగించారు. సంస్థ లక్ష్యాల సాధనపై దృష్టిపెట్టాలని, ఆదిశలో విద్యార్థులకు బోధన చేయాలని, మూడువారాల ట్రైనింగ్ ప్రోగ్రాంలో నిర్వహిస్తున్న, నేర్చుకున్న నూతన విషయాలను విద్యార్థులకు వివరించాలని, మూల కారణాలు, వాటి విశ్లేషణ తద్వారా విషయ సేకరణపై శ్రద్ద వహించాలని అన్నారు. సమస్యపరిష్కార నైపుణ్యాలపై దృష్టిపెట్టాలని అన్నారు. ప్రతీ పని లోటుపాట్లు లేకుండా చేసే దిశగా బోధన ఉండాలని అన్నారు. అటువంటి సమ్మిలిత నైపుణ్యాలపై విద్యార్థులను నిష్ణాతులు చేయాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాలిటెక్నిక్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

**-విది నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన శ్యామ్‌సుందర్**

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాత్‌కేకన్**

మహబూబాబాద్,మే31,ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ అనివార్యమని మహ బూబాబాద్ జిల్లా ఎస్పి సుదీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. శుక్ర వారం మహబూ బాబాద్ ట్రాఫిక్ ఎస్సై శ్యామ్‌సుందర్ పదవి విరమణ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అంద జేశారు. అనంతరం ఎస్పి మాట్లా డుతూ శ్యామ్ సుందర్ పోలీస్ శాఖలో సుదీర్ఘంగా 40సంవత్సరాలు సర్వీస్ పూరి చేసుకొని కానిస్టేబుల్ నుండి ఎస్సై వరకు పదోన్నతి పొంది ఉద్యోగ నిర్వ హణలో అంకిత బావంతో పనిచేశాడన్నారు. పదవి విరమణ అనంతరం ఎలాంటి సహాయం కావాలన్నా నేరుగా తనను సంప్రదించవచ్చని అన్నారు. పదవి విరమణ కేవలం వత్తికే గాని వ్యక్తిత్వానికి కాదన్నారు. అత్యవసర సమ యంలో పదవి విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలను వినియో గించు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పి జోగుల చెన్నయ్య, డిఎస్పి తిరుపతిరావు, టౌన్ సిఐ దేవెందర్ పాల్గొన్నారు.



# ఫర్టిలైజర్ షాప్‌లను తనిఖీలు చేసిన సేబేదారి సిఐ

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త :

పట్టణ కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను వ్యవసాయ అధికారులతో కలిసి సుబేదారి ఇన్‌స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి తనిఖీలు నిర్వహించి, రికార్డులను పరిశీలించారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# మెరుగైన సేవలందిస్తేనే గుర్తింపు : కలెక్టర్ హరిచందన





**నల్లగొండ అర్బన్, మే 31, ప్రభాతవార్త :** ఉద్యోగ నిర్వహణలో మెరుగైన సేవలందించే అధికారులకు ప్రజలలో మంచి గుర్తింపు ఉంటుందని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పేర్కొన్నారు. శుక్రవార పట్టణంలోని లక్ష్మీ గార్డేన్‌లో డిఎంహెచ్ ఓ డాక్టర్ అనిమల్ల కొండల్‌రావు పదవీ విరమణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో డాక్టర్ అనిమల్ల కొండల్‌రావు సేవలు గొప్పవన్నారు. ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి సర్వసాధారణమని ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగి నూతన అధ్యాయాన్ని మొదలుపెట్టాలని సూచించారు. పదవి విరమణ పొందిన కొండల్ రావును కలెక్టర్ శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర హెల్త్ సంచాలకులు బి రవీంద్రనాయక్ మాట్లాడుతూ వృత్తి పరంగా సమన్వయంతో పనిచేస్తూ అందరి మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. అలాంటి వ్యక్తి ఈ రోజు పదవీ విరమణ అవ్వడం మాకు బాధాకరం అయినప్పటికి వారకీ వారి కుటుంబసభ్యులకు భగంతుడు ఆయురోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్క ఉద్యోగి ఉద్యోగంలో దేశ జిడిపికి భాగస్వామ్యం ఉంటుందన్నారు. ఉద్యోగ సమయంలో ఉద్యోగ చేసిన ప్రతి మంచి పని పరిగణాలోకి వస్తుందన్నారు. ప్రజలను చైతన్యం చేయడంలో డాక్టర్ కొండల్‌రావు ఆట పాట మాటలతో జనానికి ప్రభావితం చేశారమని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా తాను విధులు నిర్వహించిన ఏ ప్రాంతంలోనైనా మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. రాష్ట్ర వైద్య విధానమండలి కమిషన్ సభ్యులు అజయ్ కుమార్ డాక్టర్ కొండల్‌రావు సేవలు గొప్పవన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల్ల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, జెడ్పి సీఈవో ఎన్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఇన్చార్జి డిఎంహెచ్ఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డిసిహెచ్ మాతృ నాయక్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగిళ్ల మురళి, జె. శేఖర్ రెడ్డి, ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు పాలడుగు నాగార్జున, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, బంధుమిత్రులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు జూనియర్ కళాశాలలు పునఃప్రారంభం

మొదటి పేజీ తరువాయి

కొన్ని కళాశాలల్లో భవనాలు అధ్వానంగా తయారయ్యాయి. నిధులు మంజూరు చేస్తే నూతన భవనాలను నిర్మించి విద్యార్థుల ఇబ్బందులు తీర్చనున్నారు. ప్రభుత్వ కళాశాలలను, ప్రైవేటు కళాశాలలకు ధీటుగా తయారు చేస్తేనే ప్రభుత్వ కళాశాలలు బలోపేతం అవుతాయి. విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. లేనిపక్షంలో నామమాత్రంగా విద్యార్థులు చేరితే కళాశాల లక్ష్యం, ప్రభుత్వ ఉద్దేశ్యం నెరవేరే పరిస్థితి కనిపించదు. పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పిస్తేనే కళాశాలలు అభివృద్ధి పథంలో పయనిస్తాయి. నేటి నుంచి కళాశాలలు పునఃప్రారంభం అవుతున్నప్పటికి పాఠ్య పుస్తకాలు ఇంతవరకు కళాశాలలకు చేరలేదు. తెలుగు అకాడమీ ముద్రించి కళాశాలలకు పంపాల్సి ఉంటుంది. పుస్తకాలు కళాశాలలకు చేరడానికి మరికొంత సమయం పట్టనుంది. ఇదిలా ఉండగా జూనియర్ కళాశాలల్లో ఇంటర్ మీడియట్‌లో ప్రవేశాలకు ప్రక్రియ ప్రారంభం అయింది. జూన్30 నాటికి తొలి విడత ప్రవేశాలు ముగించనున్నారు. రెండవ విడత అడ్మీషన్స్ ప్రక్రియ ఆగష్టు వరకు కొనసాగే అవకాశం ఉంది. నేడు కళాశాలలు పునఃప్రారంభం కాన్నుందున లెక్చరర్‌లు ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇండ్లకు వెళ్ళి కళాశాలల్లో చేరాలని కోరేందుకు ఇంటింటి ప్రచారం నిర్వహించేందుకు సమాయత్తం అవుతున్నారు. ఇంటర్‌మీడియట్ ఉన్నత అధికారులు కూడా కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో లెక్చరర్‌లు ప్రచారానికి సిద్దం అవుతున్నారు. ఒకవైపు అడ్మిషన్‌ల ప్రక్రియ కొనసాగుతుండగా .. మరోవైపు ప్రచారాన్ని వేగవంతం చేయనున్నారు. మే 24న ప్రారంభం అయిన ఇంటర్ అడ్వాన్డ్ సప్లమెంటరీ పరీక్షలు శుక్రవారం ముగిసాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రశాంతంగా పరీక్షలు జరిగాయి. ఉదయం ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించారు. ఇదిలా ఉండగా జూనియర్ కళాశాలల్లో వృత్తివిద్యాకోర్సులను కూడా ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. ఉపాధి అవకాశాలు కలుగుతుండడంతో ఎంతోమంది విద్యార్థులు వృత్తివిద్యాకోర్సుల్లో చేరుతున్నారు. లెక్చరర్‌లు కూడా వృత్తివిద్యాకోర్సుల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియపరచడంతో చేరేందుకు ముందుకు వస్తున్నారు. సదరు కోర్సులను పూర్తి చేసిన ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందారు. ఒక్కొక్క ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 5 నుంచి 7 వరకు వృత్తివిద్యాకోర్సులు ఉన్నాయి. సత్ఫలితాలను సాధిస్తున్నాయి. వీటితో పాటు రెగ్యులర్ కోర్సులు అయిన ఎంపీసీ, బైపీసీ, హెచ్‌ఈసీ, సీఈసీ, తదితర కోర్సులు కూడా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలతో పాటు సాంఘిక సంక్షేమ, గురుకుల కళాశాలలో, మోడల్ స్కూల్సలలో కూడా ఇంటర్ అడ్మిషన్‌లు కొనసాగుతున్నాయి. నేటి నుంచి కళాశాలల్లో విద్యార్థుల పెంపు లక్ష్యంగా ప్రిన్సిపల్స్, లెక్చరర్‌లు, అధికారులు చర్యలు తీసుకోనున్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మినా.. కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ హన్మంత్ కె.జండగే








**చౌటుప్పల్, మే 31 ప్రభాతవార్త :** వ్యవసాయ సాగు చేయడం కోసం రైతులు అనువైన కాలాన్ని అదునుగా చేసుకుని నకిలీ విత్తనాలు విక్రయించినా, కృత్రిమ కొరతను సృష్టించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హన్మంతు కె.జండగే అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు ఎరువులు, విత్తనాల షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధనలక్ష్మీ ఫర్టిలైజర్స్, సీడ్స్, షాపును తనిఖీ చేసి ఇన్వాయిస్ బిల్లులు, పత్తి, వరి విత్తనాలను తనిఖీ చేశారు. లాట్ నెంబర్స్, ఇన్వాయిస్‌లు ఎక్కడి నుంచి తెచ్చారు. డీలర్ షిప్ వివరాలను, రిజిస్ట్రేషన్‌లో నమోదు తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సదంర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విత్తన డీలర్లు ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే రైతులకి విక్రయించాలని, అలాగే రైతులకు కావాల్సిన విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసే ప్రతి రైతుకు విధిగా రశీదు అందించాలన్నారు. అనుమతి లేని విత్తనాలను విక్రయించినా, కృత్రిమ కొరతను సృష్టించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో లైసెన్సు కలిగిన డీలర్ల వద్ద నుంచి మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. గ్రామాల్లో ఎవ్వరైనా కుల్లా పత్తి విత్తనాలను, బిటి త్రీ పత్తి విత్తనాలను అమ్మినట్లయితే వారి దగ్గర కొనకూడదన్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరిగినా టోల్‌ఫ్రీ నెం. 7288878404 ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలోని 140 విత్తన డీలర్లను, గోదాములను విస్తృతంగా తనిఖీ చేయుటకు నాలుగు సీడ్ స్వాడ్ బృందాలతో పాటు ప్రతి మండలంలో మండల వ్యవసాయ శాఖ అధికారి, తహశీల్దార్, పోలీస్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లతో మండల స్థాయి తనిఖీల బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నకిలీ విత్తనాలు రాకుండా, డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు కానీ పత్తి విత్తనాలు, ఇతర విత్తనాలను బ్లాక్ మార్టెక్ చేయకుండా, విత్తనాల కొరత చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి అను రాధ, డివిజన్ అధికారి దేవీలాల్, మండల అధికారులు ముత్యాల నాగ రాజు, ఎంఆర్ఐ రాంరెడ్డి, ఎఇఓలు, విత్తన డీలర్ దాచెపల్లి శ్రీనివాస్‌గుప్తా,

## రోహిణిలో విజృంభిస్తున్న భానుడి ప్రతాపం



మొదటి పేజీ తరువాయి

గృహాలలో, వ్యాపార సముదాయాల్లో ఏసిలు కూడా పనిచేయని పరిస్తితి నెలకొంది. వేసవి తాపానికి ప్రజలు వీధుల్లోకి రావడానికి జంకుతున్నారు.జన సంచారం లేక వీధులు నిర్మానుష్యంగా ఉండి వినియోగదారులు లేక దుకాణాలు వెలవెలపోతున్నాయి. వృద్ధులు, చిన్న పిల్లలు ఎండవేడిమికి తట్టుకోలేకపోతున్నారు. చిరువ్యాపారులు, తోపుడుబండ్లు, వీధి వ్యాపారులు, పండ్ల దుకాణాలు, టీ స్టాల్స్‌లో నిర్వాహకులు వినియోగదారులు రాక ఒకవైపు ఎండ వేడిమిని తట్టుకోలేక మరోవైపు తీ వ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గృహాల్లో, కొళాయిల్లో సైతం వేడి నీరు వసు ్తండటంతో ఉపయోగించుకోలేక పోతున్నారు. గత వారం ఉష్ణోగ్రతలు తగ్గడంతో వాతావరణం చల్లబడిందని భావించిన ప్రజలకు తిరిగి గతంలో కన్నా అధిక వేడి గల వాతావరణం నెలకొనడంతో అన్ని రంగాలవారు తమ తమపనులను చేసుకోలేక తల్లడిల్లుతున్నారు. అంతేగాకుండా గతంలో సాగర్ నీరు విడుదలై రెండు పంటలు సాగు చేసిన సమయంలో వాతావరణం కొంత మేర చల్ల్లగా ఉండేది. ఈ సంవత్సరం సాగర్ కాలువ నీరు విడుదల కాకపోవడంతో ఆయకట్టు ప్రాంతంలో కూడా గతంలో కన్నా ఉష్ణోగ్రతలు నమోదవుతు భూగర్భ జలాలు సైతం అడుగంటి పోయాయి. ప్రజలు వేసవి కాలం ఎప్పుడు ముగుస్తుందా..వర్షాలు ఎప్పుడు కురుస్తాయోనని వాతావరణం ఎప్పుడు చల్లబడుతుందా అని ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో రుతుపవనాలు త్వరగా ప్రవేశించి వేసవి తాపం నుండి రక్షించాలని ప్రజలు భావిస్తున్నారు.

## సాగర్ ఎడమ కాలువ కట్టపై బొంగ

**నడిగూడెం,మే31,ప్రభాతవార్త :** మండలంలోని రామాపురం, ఊర చెరువు వద్ద నాగార్జున సాగర్ ఎడమ కాలువ కట్ట 120వ కిలోమీటర్ వద్ద బొంగ పడింది. సిబ్బంది బొంగ పడిన దృశ్యాన్ని చూసి సంబంధిత ఉన్నతాధికారులకు తెలియజేశారు. జూనియర్ ఇంజనీర్ సత్యనారాయణ, సిబ్బందితో బొంగను శుక్రవారం పరిశీలించారు. మరమ్మత్తులకు చర్యలు చేపడతామని అన్నారు. అంచనా వేసి నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపి నిధులు మంజూరు కాగానే పనులు చేపడతామని అన్నారు. ఎడమ కాలువ నీరు విడుదల చేసే లోపే పనులు పూర్తిగావించనున్నట్లు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తాత్కాలికంగా కాలువ కట్టపై రాకపోకలకు ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు.

